تماریکی

శ్రీ

కృష్ణకథాసారసంగ్రహము, నీతివాక్యరత్నావళి, సుగుణదాయిని,

మున్నగు గ్రంథంబులను రచియించిన

తాటికొండ - తిమ్మారెడ్డి

దేశాయివారిచే వ్రాయఁబడిన

శబ్దార్థచింతామణి

యను నీ నిఘంటువు తెనుఁగు, ఉరుదు, అర్థముతో నొప్పియుండి

చెన్నపురి:

ఆనందముద్రాక్షరశాలలో నచ్చొత్తింపఁబడి

ప్రకటింపఁబడియె.

1906.

Copyright Registered.]

[దీని వెల రు. 2-0 0

M. R. Ry. P. Ramarayaningaru, M.A.

Kalahasti, 1-8-'06.

MY DEAR SIR,

I thank you very much for your kind letter and a specimen copy of your Telugu-Urdu Dictionary. I went through that portion of your excellent work, and I am exceedingly glad to say that your work will be a valuable acquisition to Telugu Literature; and I have no doubt that it will supply a long felt desideratum especially in H. H. the Nizam's Dominions where Telugu and Urdu move in such close intimacy. I have only one suggestion to make; that is, if it is not too late, you may have the Urdu words printed *also* in Urudu characters.

Wishing every success to your excellent work.

M. R. Ry. Rao Bahadur P. Venkata Krishnaya Nayudu Garu, B.A.

Guntur, 28th July 1906.

DEAR SIR,

Your letter with the two sample pages of your Telugu-Hindustani Dictionary to hand. I have carefully gone through the, two pages, and I find from the sample that your book, if completed, will be a very interesting and instructive reference volume, full of valuable information to any one interested in the study of these two languages. I wish you every success in your enterprise.

M. R. Ry. S. Aravamudu Aiyengar, B.A., B.L., High Court Vakil.

Hyderabad (Decan), 23rd August 1906.

MY DEAR TIMMA REDDY GARU,

I have carefully gone through the sample pages of your proposed Telugu-Hindustani Dictionary in Telugu characters, and I

have great pleasure in telling you that the book judging from the pages before me, is bound to prove a very useful and excellent reference book to the majority of the Telugu-speaking public. In H. H. the Nizam's Dominions especially the want of such a book of reference has been felt for some time, and I am glad that you have supplied that want admirably.

I wish you every success in this venture of yours, which I know is to you a labour of love.

M. R. Ry. M. Subbarao Garu, B A.

Guntur, 23-7-06.

DEAR SIR,

I have gone thro' the specimen pages of your Dictionary which you have been kind enough to send me. I am not a Urdu scholar and so showed them to a Mahommedan friend. He told me that the appropriateness of the Urdu equivalents employed in the work speaks creditably of the author's command of the language and makes the book perfectly reliable. I hope that the book will be very useful to the public.

ఈనిఘంటువునుగుఱించి యొసంగిన కొందఱియభిప్రాయంబులను

నీక్రిందుఁ బొందుపఱచెదను.

1. రాజమహేంద్రవరము సర్వకళాపాఠశాలయొక్క ప్రధానాంధ్రపండితులును, కవిపుంగవులును, నగు మ-రా-రా-శ్రీ, బ్రహ్మశ్రీ, కొక్కొండ వేంకటరత్నముపంతులవారు, రాజమహేంద్రవరము. 6-7-06.

లోకోపకారపారీణులారా! తమయెన్నిక చాలమేలయినది. అది వమ్ముగాకిమ్ముగాఁ గార్యరూపముగఁ బరిణమించుట యంతకంటె నెంతయు శ్లాఘ్యము. ఈనిఘంటువునకు వెలకొంచెముగానుంచినం బహుజనోప

యోగంబగునని భావించుచున్నాను. వేయేల? తమకోశ ముగుడ భాష నభ్యసించు నాంధ్రులకు నుపాధ్యాయ ప్రతినిధిగ నుపకరించునని సంభావించుచున్నాను.

---

2. మ-రా-రా-శ్రీ, శ్రీమాన్. బి - శఠగోపాలాచార్యులవారు, ఎం-ఏ, హైదరాబాద, దక్కన్, 29 జూలై 06.

తమరు ప్రీతితో నంపిన జాబును, దానియందమర్చిన ప్రూఫును, జూచిచాలా యానందమునొందినవాఁడనైతిని, అయితే హిందుస్థానిభాష నాకురానందున గ్రంథవిషయమై నాయభిప్రాయము తద్విషయమైమాను కొన్నాను, క్షమింపప్రార్థించెద. తమరు విద్యాపక్షపాతము విడువకుండుటకై మిక్కిలిమోదించుచున్నాఁడను. ప్రూఫుయీజాబుతోనె వాపసుచేసినాను. కన్నునొప్పితో బాధపడుచున్నందువల్ల జవాబుయివ్వనాలస్యమాయెను, మన్నింపఁగోరెద. తామువ్రానినగ్రంథము మిక్కిలియుపయుక్తమగుటకు సందేహము లేదు.

---

3. మ-రా-రా-శ్రీ, కొండ వెంకటప్పయ్యపంతులవారు బి-ఏ-బి-ఎల్, గుంటూరు.

మీరురచియించి ముద్రింపించుచున్న తెలుఁగు, నాగ్రి, నిఘంటువునందలి చిత్తుపత్రముల వందనంబులతో సందుకొంటిని. ఉర్దూభాషనిజాము రాజ్యమునందుమాత్రమేగాక హిందుదేశమునందంతట వ్యాప్తమైయుండుట చేత దానినభ్యసించినవారు మన దేశమున నెచ్చటికిబోయినను ఆభాషనుపయోగింపవచ్చును, గనుక ఆభాషనభ్యసించుట మిక్కిలియుప

యుక్తము, తద్భాషాపరిచయమునుగోరు ప్రతివారికిని తామురచియించుచున్న నిఘంటు వత్యంతము సహాయకారిగానుండుననుటకు సంశయము లేదు. తాముజేయుప్రయత్నము నిర్విఘ్నముగనెరవేర్ప సర్వేశ్వరునిఁ బ్రార్థింపుచున్నాఁడను.

4. జిల్లాకోర్టుప్లీడరగు, మ-రా-రా-శ్రీ, జల్లేపల్లి హనుమంతరావు గారు బి-ఏ, విజయనగరము, 5-8-06.

నిత్యమనేకాశీర్వాదము లొనరించుచు వ్రాయునదేమనిన, తాము నాయందుదయఁజూపి పంపిననిఘంటువు భాగమునుజూడఁగా నిప్పటివారి కట్టిపుస్తకము మిగుల నవసరమనుటకు సందియములేదు. తమప్రయత్నము మిగుల శ్లాఘనీయము గ్రంథముముగిసి ప్రచురింపఁబడుట సాధ్యమగునంతవేగముగా నెరవేరునని నమ్మియున్నాను. తమజాబునకుఁ బ్రత్యుత్తరము వ్రాయుటకుఁబనులతొందరచేత జాగయినందుకు క్షమింపఁగోరుచున్నాను. చిత్తగింపవలెను.

5. మ-రా-రా-శ్రీ, ఎస్, రంగయ్యశెట్టివారు-బి-ఏ మదరాసు 22-7-06

తాముప్రవాసిపంపినజాబును, ప్రూఫును, జేరినవి. ఇట్టినిఘంటువులు యీప్రదేశములకు సహాయపడవు. హైదరాబాదుప్రాంతములలో శ్లాఘనీయముగానుండవచ్చును. తాము తెలుఁగుపదములలో అర్థానుస్వార శకటరేఫములను నిరాకరించేక ఆయాతావులలోనుంచి నందులకై పరిమానం దమాయెను. నిఘంటువులో అవిలేనిచో అదినిఘంటువు అనిపించుకొనఁజాలదుగదా. అనేకపదములున్నవి. పుస్తకము పెద్దదిగనుండును, గుణములు మెండు. గ్రంథకర్తకష్టముస్పష్టము. ప్రజలుసన్మానింతురుగాక.

6. మ-రా-రా-శ్రీ, వేదమూర్తులైన, బాలసరస్వతి, శతావధాన, బిరుదాంకితులైన, శ్రీతిరుపతి వేంకటేశ్వరకవులు, కాకినాడ, 7-7-06.

తమరు వ్రాసినయుత్తరము, అందుతోఁబంపిన నమూనాఫారము జూచినాను. మీరు వ్రాసిననిఘంటువు సర్వజనోపయోగమయినది, చాలాఁ యుపయోగకరమైనది. అదితమబోఁట్లకుఁగాని అన్యులకుసాధ్యముకాదు. శ్రీ, మా జేమీన్‌దారుగారుకూడ చాలాసంతోషించినారు, గనుకిత్వరలో నచ్చువేయించఁగలందులకు అనగా అచ్చుపూర్తిచేయించ గలందులకుఁ గోరుచున్నాను.

---

7. గుత్తి లండన్ మిషన్ హైస్కూల్ తెలుఁగుపండితులైన శ్రీమాన్ ఉప్పరపల్లె రంగాచార్యులవారు, 6-7-06.

తామంపిన నిఘంటువులోని కొంతభాగమును జూచి యామందానందమానసుఁడనై యీక్రిందిపద్యములం బొందుపఱచి వానిమూలమునన యభిప్రాయముఁ దెలుపుకొనినాఁడను.

కం. తిమ్మారెడ్డీనీవిడె
సమ్మానముఁబడయఁగోరి సజ్జనులందున్
నెమ్మదిగ నురుదు తెలుఁగుకు
సమ్మతియగు నేకనిఘంటు సల్పితివిబళీ. 1

కం. లోకోపకారమతులిడె
ప్రాకటముగనిట్టిపనులఁ బ్రబలుదురందున్

పీఁకమెయి మేఘుఁడెపుడ
స్తోకముదంబునను వర్షతోయములీడే. 2

తే_గీ. ఉరుదుభాషకుఁ దెలుఁగునకోర్పుమీఱ
కడు మనోహరమగు నట్టి కాంక్షచేత
నొకనిఘంటువురచియింప నోడకదియు
చెలఁగిజగములఁ బ్రఖ్యాతిఁజెందకున్నె ? 3

కం. ఇది యురుదు తెల్గు నేర్వను
మదిఁగల్గినజనులకెల్ల మతిఁగలిగించుకా
విదితముగఁదెల్గుజనులకు
మదినందియమెల్లమాన్ప మహిమజెలంగక 4

తే_గీ. ఈనిఘంటువుమిక్కిలియేపుమీఱి
యఖిలజనులకును పకారమావహించి
లోకమందెల్లఁదారమైలోచ్చు లేక
సూర్యచంద్రులపగిదినిసొంపుఁగాంచు. 5

---

8. మ_రా_రా_శ్రీ, బ్రహ్మశ్రీ, మల్లాది సూర్యనారాయణశాస్త్రులవారు, అమలాపురము బోర్డు హైస్కూల్ తెలుఁగుపండితులు 4_8_06

గీ. తిమ్మరెడ్డిసుధీంద్రుని తెలుఁగుకోశ
పత్రములఁజూచి సంతసంబడితినీని
ఘంటువాంధ్రంబు నురుదునుగఱచుబాల
కులకు నుపకారియగునని తెలుఁగునుగాంచి

చ. నురుదునకాంధ్రభాషకును నూతనపద్ధతి రెండునర్థముల్
సరిపడవచ్చు నాంధ్రపదసంతతిఁ గూర్చి రచించెఁ గోశముం
స్థిరమతి తిమ్మరెడ్డి వరశీలుఁడు పండితపూజ్యుఁడై యశో
భరమగుచుం గలార్థిసదుపాయముగా నిది వృద్ధినొందుతన్.

---

9. రశీడన్ శ్రీ హైస్కూల్ తెల్గుపండితులగు వేదమూర్తులైన నరసింహశాస్త్రులవారు, హైదరాబాద దక్కన్. 25 ఆగస్టు 06.

తాముపంపించిననిఘంటువు భాగమును జూచినాను, బహుబాగుగనున్నదనుటకు సందియము లేదు. ఇట్టిఘనకార్య మిదివఱకెవరును జేసియుండలేదు. లోకోపకారమునకై తామింతశ్రమ చేసినందుకు మేమందరమును గృతజ్ఞులమైయుంటూయున్నాము.

క. పలువురకు నురుదుభాషను
సులభముగాఁ దెలియఁ జేయు సుపథంబును మీఁ
రెలమిన్గనుగొనినసుధీ
బలమున్బలపఱచుగాఁత భగవంతుఁడిలన్.

గీ. అఖిలజనులకునుపయుక్తమైనరీతి
నాంధ్రగీర్వాణపదసమూహమునకిటుల
నర్థమును నుర్దుభాషలోనంచితముగ
వ్రాసిప్రకటించినట్టి విద్వాంసులెవరు.

చ. శ్రమపడి తాము వ్రాసిన ప్రశస్తనిఘంటువులోనఁ గొంతభా
గమును బహుప్రకారములుగాఁ బరిశీలనఁ జేసి చూడమీ

సమధికసత్కళావిభవసంపదకెంతయుసంతసించితిఁ
సముచితలీలదానిసరసంబును వర్ణనఁజేయనోడితిఁ.

క. శ్రీకల్యాణ గుణాఢ్యుఁడు
లోకావనశీలుఁడఖిలలోకేశుఁడు వే
చేకొని బ్రోవుతనిరతము
ధీకలితుఁడవైన నిమ్మ తిమ్మారెడ్డీ.

10. మ-రా-రా-శ్రీ, కొత్వాలు పేరారెడ్డివారు, గద్వాల మానిఘంటువు సర్వజనోపయుక్తంబైనది. తెలుఁగులోను, నురుదులోను. భాషాంతరీకరించువారల కత్యంతోపయోగంబైనది ఇది యాచంద్రతారార్కంబు స్థిరంబుగనుండి సకలజనులకు సహాయకారిగానుండుగాత.

పీఠిక.

పుడమిపై మనుష్యునకర్థజ్ఞానంబు లేకున్నచో, నెద్దియేని నెఱుంగుటకు వీలుండదు. కాన నిభ్భువిలో మానిసుల కర్థజ్ఞానంబుండుట యవసరమనుటకించుకయు సందియము లేదు. శబ్దార్థం బెఱుంగునెడ నెల్లప్రొద్దును, నెప్పట్టుననేని, నర్థసంశయంబు బాయుకొఱకై తోడ్పడునది నిఘంటువనుట కిసుమంతయేని సంశయము లేదు. విద్వాంసులేని, విద్యార్థులేని, నొక నిఘంటువు నొద్దనుంచికొనినచో నది చెంతనున్న నుపాధ్యాయునివలె సదా సాయపడుచుండును. పెక్కు పండితులదియెఱింగియే నిఘంటువులం బొందుపఱచి లోకంబునకు లగ్గొనరించుచునున్నారు. అట్టి నిఘంటువుల నమర్చుట బుధోత్తముల వల్లనే గాక, యన్యులకది యసాధ్యము. ఐనను బండితులుగాని వారు సైతము తామెఱింగినంతలో నన్యులకు సాయపడుట బుధసమ్మతంబైనమాటయే. అట్లుగానిచోఁ బండితులు దప్పఁదక్కనవారందఱు జేతనైనంత యన్యులకు సాయపడఁజాలక యిహపరంబులకు దవ్వైయుందురు. కాదు, కాదు, చేతనైనంతయన్యులకు సాయమగు గార్యంబునొనర్చుటకు భగవానుండందఱకు వీలుగలుఁగఁజేసియున్నాడు. సకలశాస్త్రంబుల మతంబునిదియ కాన నేఁబండితుండను గాకపోయినను నా తెలివికొలఁది లోకోపయుక్తంబగునట్లొక చిన్నని తెలుఁగునిఘంటువునమర్చి లోకంబునకుఁదోడ్పడందలచితిని. కాని యిక్కార్యంబు నారంభింపక యూఱకయే యుంటిని. ఇట్లుండ నొకనాఁడు నాయొక్క మిత్రబృందంబు నాతో నిట్లు ప్రశంసించె. "తెలుఁగర్థంబుతో నొప్పియున్న తెలుఁగు నిఘంటువులు పెక్కులున్నవిగాని యురుదులో నర్థముండెడి తెలుఁగు నిఘంటువు లెచటను దఱుచుగాఁ గానరావు. కాన నురుదులో సైతమర్థముండునట్లొక తెలుఁగు నిఘంటువును సమకూర్చినచో నందరకత్యంతోపయుక్తంబగుట కొంచంతయు ననుమానంబు లేదు." ఈమాట నా చెవింబడిన నాఁటనుండి నామనంబులోనున్న మొదటి బీజంబు మఱల

మొలకెత్తం జొచ్చుటచే నామిత్రుల మతంబు చొప్పునఁ దెలుఁగులోను, నురుదులోను, నర్థంబుగల్గిన యొక తెలుఁగు నిఘంటువును నేర్పఱుపఁ బూని యెల్లపుడక్కఱకొచ్చెడి శబ్దంబుల నకారాదిక్రమంబుగా నొక్కచోఁ జేర్చి, యాయాశబ్దంబులకు నర్థంబు తెలుఁగులోను, నురుదులోను, దెలుఁ గక్కరంబులతో నమర్చితిని. తెలుఁగుభాషకు సంస్కృత ప్రాకృత దేశ్య యిత్యాదిపదంబులును, నురుదునకు ఫార్శీ అరబీ మున్నగు శబ్దంబులును, గలయనిచో నాయాభాసలకుఁ బనయుండదు. ఇట్టి కారణంబువలన దెలుఁ గులోను, నురుదులోను, నన్యభాషలపదంబులు వికృతింజెంది కలగూరగంపవ లెఁగలసియుండుట పండితులెఱింగిన మాటయే. కాఁబట్టి ఈ నిఘంటువు లోఁ దెలుఁగుభాషయందు వాడుకలోనుండెడి సంస్కృతసమ యిత్యాది శబ్దంబులుండును. ఆచొప్పుననే యురుదులో వ్రాయఁబడిన యర్థంబు నందు నురుదులో వాడుకలోనుండెడి నరబీఫార్సీ యిత్యాదిపదంబు లుండునని యెఱుంగవలయును. క్షణభంగురంబైన మనుష్యుని జీవితమిం తంతయని యెఱుంగుట కలవిగాకుండుటచే నేఁబూనిన యీకార్యంబెన్నఁ డెట్లు గొనసాగునోయని నాడెందంబు కలఁకలం జెంది యుండెను. భగ వంతుని దయయదేమొకాని యిదియల్పకాలంబులోఁ బరిపూర్తిం జెంది నందుకుఁ బరమానందంబునుం బొందితిని. ఈవిషయంబిటు దెలిపి, విద్యాభి మానులందఱి సన్నిధిలో ముకుళితహస్తుండనై వినయంబుతో విన్నవిం చుకొను టెద్దియనిన— నేఁబాండిత్యము లేని పనికిమాలినవాఁడనేగాక యొక లెక్కలోఁ జేరినవాఁడనుగాను. జనఘనుల కుపకరించుటకొఱకు నా తెల్వికొలఁదిఁ దెలుఁగులోను, నురుదులోను, నర్థముగల "శబ్దార్థచింతా మణి" యనెడి యీచిన్ని తెలుఁగు నిఘంటువు నమర్చినందుకు దీనినందఱుఁ గరుణచే నాదరించుటయేగాక, నా తెలివితక్కువచే నీకోశంబులోఁ గన్ప డెడి నెరసులను మన్నింపవలయును.

విధేయుఁడు,

తా. తిమ్మారెడ్డి.

అ.

అంక - ప్రక్క - బాజూ.

అంకవిద్య - గణితశాస్త్రము - ఇల్మెహిసాబ్.

అంకపొంకములు - కోపము - గుస్సా.

అంకము - చిహ్నము - అలామత్.

అంకితము - పేరుపెట్టఁబడిన - నాంజదా.

అంకిలి - { ఆపద - ముశీబత్.
కలఁత - ఝగ్డా. }

అంకురము - మొలక - మోడ్.

అంకుసంకులు - సాధ్యము - ముంకిన్.

అంకూరము - మొలక - మోడ్.

అంగ - అడుగు - కదం.

అంగకము { శరీరము - జిసం.
రవికె - చోలీ. }

అంగజ - కూఁతురు - బేటీ.

అంగజము { మదము - మస్తీ.
వెంద్రుక - బాల్.
నెత్తురు - లహూ. }

అంగడి - దుకాణము - దుకాన్.

అంగద { ఆపద - ముసీబత్.
ఆఁకలి - భూక్.
కోపము - గుస్సా.
దుఃఖము - రంజ్. }

అంగారిక - చెఱుకు - నై షకర్.

అంగిక - రవిక - చోలీ.

అంఘ్రి - కాలు - పైర్.

అంఘ్రిపము - చెట్టు - ఝాడ్.

అంచలము - కొంగు - పల్లో.

అంచెలము - ఇగురు - మోడ్.

అంచే - హంస - హన్స.

అంచల - ప్రక్క - బాజో.

అంచలము - కోపము - గుస్సా.

అంచు - తుద - ఆఖర్.

అంజిక - భయము - డర్.

అంజ - పాదము - పైర్.

అంటరాని వేల్పు - అగ్గి - అంగార్.

అంటు { స్నేహము - దోస్తీ. / అశుచి - నాపాక్.

అంటుకాడు - ప్రియుడు - ఆషక్.

అండ - సమీపము - కరీబ్.

అండజ - కస్తూరి - మిష్క.

అండజము - పక్షి - పరింద్.

అండము - గ్రుడ్డు - అండా.

అంత - సర్వము - సబ్.

అంతఃకరణము { మనస్సు - దిల్. / దయ - మెహర్బానీ.

అంతగా - మిక్కిలి - బహుత్.

అంతట-తర్వాత-బఅద్.

అంతరాయము-విఘ్నము-ఖలల్.

అంతరిక్షము
అంతరీక్షము } ఆకాశము-ఆస్మాఁ.

అంతరీపము-ద్వీపము-టాపూ.

అంతర్మనుఁడు-దుఃఖమును జెందినవాఁడు-గంజీదా.

అంతర్వత్ని-
అంతర్వత్ని- } చూలాలు-హామిలా.

అంతవట్టు-అంతయు-సబ్.

అంతస్తు-మఱుఁగుచోటు-రాజ్ జగః.

అంతా-యావత్తు-సబ్.

అంతావసాయి-మంగలివాఁడు-హజాం.

అంతిక-ప్రొయ్య-చూలః.

అంతికము-సమీపము-కరీబ్.

అంత్యకాలము-చావు-మౌత్.

అంత్యకులుఁడు-
అంత్యజుఁడు- } మాలవాఁడు-ఢేడ్.

అంత్రము-ప్రేఁగు-అంత్డీ.

అందకత్తియ-
అందకత్తె- } సౌందర్యవతి-హసీనా.

అందగాఁడు-సౌందర్యవంతుఁడు-హసీన్.

అందగింపు-సొగసు-హుస్న్.

అందిక-సమీపము-కరీబ్.

అందుకము-గొలుసు-జంజీర్.

అందుపాటు-సమీపము-కరీబ్.

అంధకారము-చీఁకటి-అంధేరా.

అంధకుఁడు-గ్రుడ్డివాఁడు-అంధా.

అంధము-చీఁకటి-అంధేరా.

అంధస్సు-బువ్వ-ఖానా.

అంధుఁడు-గ్రుడ్డివాఁడు-అంధా.

అంపకోల-బాణము-తీర్.

అంబకము - { కన్ను-ఆఁఖ్. / బాణము-తీర్. }

అంబరము-ఆకాశము-ఆస్మాన్.

అంబష్ఠుఁడు-మంగలవాఁడు-హజాం.

అంబు-బాణము-తీర్.

అంబుధి-సముద్రము-దర్యా.

అంబేద-ధైర్యహీనుఁడు-బేహిమ్మత్.

అంభస్సు-నీళ్లు-పానీ.

అంభోధి- / అంభోనిధి- / అంభోరాశి- } సముద్రము-దర్యా.

అంశము-పాలు-హిస్సా.

అంశుకము-వస్త్రము-కప్డా.

అంశువు-కాంతి-రౌనక్.

అంహస్సు-పాపము-అజాబ్.

అకము - { దుఃఖము-రంజ్. / పాపము-గునః. }

అకరణి-తిట్టు-గాలీ.

అకారణము-కారణము లేక-బేవజః.

అకాలము-అసమయమైనది-బేవఖ్తు.

అకించనము-బీదతనము-గరీబీ.

అకించనుఁడు-దరిద్రుఁడు-గరీబ్.

అకూపారము-సముద్రము-దర్యా.

అక్కజము- { అధికము-జియాదా.
ఆశ్చర్యము-తాజ్జుబ్. }

అక్కఱ-అపేక్ష-మొహబ్బత్.

అక్కసము- { సంతాపము-ఫికిర్.
దయ-మెహర్బానీ. }

అక్కసు-కోపము-గుస్సా.

అక్కుపక్షి-బుద్ధిహీనుఁడు-బేవకూఫ్.

అక్తము-స్పష్టమైనది-తైషుదా.

అక్షదేవి-జూదరి-జువ్వాబాజ్.

అక్షధూర్తిలము-ఎద్దు-బైల్.

అక్షరచణుఁడు-
అక్షరచుంచువు- } వ్రాఁతకాఁడు-మొహరిర్.

అక్షరుఁడు-విష్ణువు-ఖుదా.

అక్షవతి-
అక్షవిద్య- } జూదము-జువ్వా.

అక్షసరము-జపమాలిక-తస్బీః.

అగదము-మందు-దవా.

అగమము - { కొండ-పహాడ్.
చెట్టు-ఝాడ్. }

అగము- { కొండ-పహాడ్.
చెట్టు-ఝాడ్.
పాము-సాంప్. }

అగవు-కార్యము-కాం.

అగారము-ఇల్లు-ఘర్.

అగౌకసము- { పక్షి-పరిండ్.
సింహము-షర్జా. }

అగ్గలము-మిక్కిలి-బహుత్.

అగ్నిమాంద్యము-అజీర్ణము-బద్హాజ్మే

అగ్నిహోత్రము-అగ్ని-అంగార్.

అచల-భూమి-జమీన్.

అచ్చిక-
అచ్చికము- } తక్కువ-కం.

అచ్చెరియము-
అచ్చెరువు- } ఆశ్చర్యము-తాజ్జుబ్.

అచ్ఛనము-బెల్లము-గూడ్.

అచ్ఛము-స్వచ్ఛము-సాఫ్.

అచ్ఛరము-అక్షరము-హరఫ్.

అచ్ఛలము-కోపము-గుస్సా.

అచ్ఛుకుప్ప-ధనవంతుఁడు-తవంగర్.

అచ్ఛభల్లము
అచ్ఛము } ఎలుఁగుగొడ్డు-రీఛ్.

అచ్ఛోదనము-వేఁట-షికార్.

అజము-మేఁకపోతు-ఛేలా.

అజస్రము-నిరంతరము-హమేషా.

అజినపత్ర-గబ్బిలము-అబాబీల్.

అజినము-తోలు-చమ్డా.

అజినయోని-జింక-హరణ్.

అజిరము- < గాలి-హవా.
దేహము-జిసం.
కప్ప-మేన్డుక్.

అజిహ్మగము-బాణము-తీర్.

అజిహ్మము-కప్ప-మేన్డుక్.

అజ్ఞుఁడు-తెలివిమాలినవాఁడు-బేవకూఫ్.

అజిరము-ఆస్థానమంటపము-బరామద్ గా॥.

అజ్జ-పాదము-పైర్.

అజ్జవాలు-కోడి-ముర్గీ.

అటమటీఁడు-మోసగాఁడు-దగాబాజ్.

అట్టము-బువ్వ-ఖానా.

అట్టాలకము < బురుజు-బురుజ్.
నగరు-మహల్.

అడఁకువ-వినయము-తహజీబ్.

అడకర-తాలిమి-సబర్.

అడలు- < ఏడ్పు-రోనా.
భయము-డర్.

అడవి-అరణ్యము-జంగల్.

అడవితిరుగుడు-కోఁతి-బందర్.

అడసాల-వంటయిల్లు-బావర్చీఖానా.

అడి { వ్యర్థము-ఫుజూల్.
అడి { అధికము-జేయాదా.

అడిచిపాటు-త్వర-జల్దీ.

అడిదము-కత్తి-తల్వార్.

అడిబీరము-కావరము-మస్తీ.

అడియఁడు-సేవకుఁడు-ఖిద్మత్ గార్.

అడియరి-లోభి-బఖీల్.

అడియాలము-గుఱుతు-అలామత్.

అడియాస-దురాశ-హిరిస్.

అడుపు-ప్రొయ్యి-చూలః.

అడువ-ప్రాఁత-పురానా.

అడుసు-బురద-కీచడ్.

అడ్డపాప-శిశువు-బచ్చా.

అడ్డము-తాకట్టు-రెహాన్.

అణఁకువ-అడఁకువ-తహజీబ్.

అణుకుఁడు-అల్పుఁడు-కమీనా.

అతగుఁడు-దుర్బలుఁడు-కంజోర్.

అతర్కణము-నేరము-కుసూర్.

అతలకుతలము-శ్రమ-తక్లీఫ్.

అతిమాత్రము- } మిక్కిలి-జేయాదా.
అతిరేకము- } మిక్కిలి-జేయాదా.

అతివ-స్త్రీ-ఔరత్.

అతివేలము-అతిశయము-జియాదా.

అతీతము-జరిగిన-గుజేష్తా.

అతులము
అతులితము } సరిలేనిది-బేనజీర్.

అత్తరము-త్వర-జల్దీ.

అత్తలము
అత్తళము } బల్లెము-బర్ఛీ.

అత్తి-ఏనుఁగు-హాతీ.

అత్యంతము-మిక్కిలి-జియాదా.

అదటు-గర్వము-గురూరీ.

అదనము-అధికము-జియాదా.

అదను-సమయము-మోకా.

అదరము-పెదవి-హోఁట్.

అదరిపాటు-గర్వము-గురూరీ.

అదవర { కలఁత-ఝగ్డా.
చింత-రంజ్.

అదాటు-అకస్మాత్తు-యకాయక్.

అదృక్కు-గ్రుడ్డివాఁడు-అంధా.

అద్రి { కొండ-పహాడ్.
చెట్టు-ఝాడ్.

అద్వితీయము-అసమానము-బేనజీర్.

అధఃకరణము-క్రిందుపఱచుట-జలీల్ కర్నా.

అధమర్ణుఁడు-అప్పుతీసికొన్న వాఁడు-కరజ్ దార్.

అధముఁడు-నీచుఁడు-రజీల్.

అధరము-పెదవి-హోఁట్.

అధికము-ఎక్కువ-జెయాదా.

అధికృతుఁడు-అధికారి-హాకిం.

అధిక్రియ-అధికారము-యఖ్తియార్.

అధిగమము-లాభము-ఫాయిదా.

అధిజననము-పుట్టుక-పైదాయిష్.

అధిపతి-ప్రభువు-మాలిక్.

అధిరోహిణి-నిచ్చెన-సిఢీ.

అధిశ్రయణి-ప్రొయ్యి-చూలః.

అధీశుఁడు-రాజు-బాదుషా.

అధ్యక్షుఁడు-అధికారి-హాకిం.

అధ్వగుఁడు { బాటసారి-రాహ్గీరా.
సూర్యుఁడు-సూరిజ్.

అనంత { ఆకాశము-ఆస్మాఁ.
భూమి-జమీఁ.

అల్లన
అల్లల్లన } మెల్లన-ఆహిస్తా

అల్లువాఁడు-అల్లుఁడు-దామాద్.

అవ { అవ్వ-నాఁని.
చెడ్డ-బద్.

అవకటము-విరుద్ధము-మొఖాలెఫత్.

అవకర్షణము-వెడలించుట-హాకాల్నా.

అవకాశము-ఎడము-ఫుర్సత్.

అవకేశి-గొడ్డుది-బాంజ్.

అవక్రయము { బాడిగ-కిరాయా.
వెల-ఖీమత్.

అవగతి-తెల్వి-ఇల్లు.

అవగణన-తిరస్కారము-హికారత్.

అవగుణము-దుర్గుణము-బద్‌చాల్.

అవచాటము-అకస్మాత్తు-ఎకాయక్.

అవజ్ఞ-తిరస్కారము-హికారత్.

అవటము { నూయి-బావుడి.
బొక్క-సురాఖ్.
గుంత-గఢా.

అవతారిక-గ్రంథములో మొదలువ్రాసెడి యుత్పత్తిక్రమము-దీబాచా.

అవదంశము-తొక్కు-చట్నీ.

అవదాతము { స్వచ్ఛము-పాక్.
శ్రేష్ఠము-ఉమ్దా.

అవద్యోతనము-వెలుతురు-రోష్నీ.

అవధీరితము-తిరస్కరింపఁబడిన-హికారత్‌షుదా.

అవనము-కాపాడుట-హిఫాజత్‌కర్నా.

అవని-భూమి-జమీన్.

అవమతి
అవమర్యాద } అవమానము-ఫజీహత్.

అవమానన-తిరస్కారము-హికారత్.

అవయవము-కరచరణాదియంగములు-అజా.

అవయోగము-అవశకునము-బద్‌షుగూన్.

అవరోధము-మఱుఁగు-రాజ్జే.

అవరోహము-దిగుట-ఉతర్‌నా.

అవర్ణము-అపవాదము-బద్‌నామీ.

అవలగ్నము-నడుము-కమర్.

అవలీల- సులభము-సహెల్.
సంతోషము-ఖుషీ.

అవలేపము-గర్వము-గురూరీ.

అవలోడనము-పరామర్శ-ఖాతిర్.

అవశకునము-దుశ్శకునము-బద్‌షుగూన్.

అవశము-వశముకానిది-గైర్‌ముమ్‌కిన్.

అవశాత్తు-ఆకస్మికము-ఏకాయక్.

అవశిష్ట-మిగిలినది-బకాయా.

అవశీనము-తేలు-బిచ్చూ.

అవశ్యము-నిజము-సచ్.

అవశ్యాయము- గర్వము-గురూరీ.
మంచు-బరఫ్.

అవష్టంభము-గర్వము-గురూరీ.

అవసాయము- నిజము-సచ్.
సేషము-బకాయా.

అవస్త్యము-ఇల్లు-ఘర్.

అవస్థానము-ఉనికి-సుకూనత్.

అవహననము-దంచుట-కూట్నా.

అవహారుండు-దొంగ-చోర్.

అవాంతరము-కలహము-లడై.

అవాగ్రము-వంగినది-ఝుకాహువా.

అవాప్తము-ప్రాప్తము-ఖిస్మత్.

అవిటి-అంధకుఁడు-అంధా.

అవిధి { శ్రమము-తక్లీఫ్.
దుఃఖము-రంజ్.

అవినీతుఁడు-అవిధేయుఁడు-నాఫర్మాబర్దార్.

అవుజే-బురద-కీచడ్.

అవ్వల-పిమ్మట-బలద్.

అశక్తత
అశక్తి } వ్యాధి-బీమారీ.
అశక్తము

అశనాయితుఁడు-ఆఁకలిఁగొన్నవాఁడు-భూక్ జేదా.

అశని-పిడుగు-బిజ్లీ.

అశుచి
అశుద్ధము } పరిశుద్ధముకానిది-నాపాక్.

అశేషము-అంత-సబ్.

అశోకము-పాదరసము-పారా.

అశ్మంతము { ప్రొయ్యి-చూలః.
చేవు-మాత్.

అశ్మకుట్టకుఁడు-కాచపనివాఁడు-సంగ్‌తరాష్.

అశ్మము-ఱాయి-పత్థర్.

అశ్మసారము-ఇనుము-లోహా.

అశ్రమము-సులభము-సహీల్.

అశ్రము-కన్నీరు-ఆఁసూ.

అశ్రాంతము-నిరంతరము-హామేషా.

అశ్రువు-కన్నీరు- ఆఁసూ.

అశ్వతరము-కంచరగాడిద-ఖచ్చర్.

అశ్వము-గుఱ్ఱము-ఘోడా.

అశ్వారోహుఁడు-రౌతు-సవార్.

అసందర్భము-సందర్భములేని-బేమౌకా.

అసంపూర్తి-అసమగ్రము-నాతక్మీల్.

అసతి-అంకుటాలు-ఫాహాషా.

అసదృశము-సమానముకానిది-లానానీ.

అసభ్యుఁడు-నీచుఁడు-రజీల్.

అసమంజసము-చెడ్డది-బురా.

అసమంజసుఁడు-బుద్ధిహీనుఁడు-అహమక్.

అసమము-సమముకానిది-బేనజీర్.

అసలు { బురద-కీచడ్.
మూలధనము-ఖజానా.

అసహనుఁడు-శత్రువు-దుష్మన్.

అసహిష్ణుత-ఓర్పులేమి-హాసద్.

అసితము-నలుపు-కాలా.

అసితాంగము-కత్తి-తల్వార్.

అసితాననము-కొండముచ్చు-లంగూర్.

అసిపత్రము-కత్తియొఱ-మ్యాన్.

అసిమి-సంచి-థైలీ.

అసుధారణము-జీవనము-హయాత్.

అసురి-రాత్రి-షబ్.

అసురము { ఏనుఁగు-హాతీ.
కాకి-కవ్వా.

అసువు-ప్రాణము-జాన్.

అసూక్షణము-తిరస్కారము-హికారత్.

అసూయ-ఓర్వలేమి-హసద్.

అసృక్కు-రక్తము-లహూ.

అసృగ్ధర } తోలు చమ్డా.
అసృగ్వర

అస్థి-బొక్క-హడ్డీ.

అస్థిభారము-పునాది-బున్యాద్.

అస్రము { కన్నీరు-ఆఁసూ.
రక్తము-లహూ.

అహరహము-ప్రతిదినము-హర్రోజు.

అహర్పతి-సూర్యుఁడు-సూరిజ్.

అహర్ముఖము-ప్రాతఃకాలము-అలస్సుబః.

అహస్కరుఁడు-సూర్యుఁడు-సూరిజ్.

అళీకము-నొసలు-పిషానీ.

అళుకు-భయము-డర్.

ఆ

ఆంతర్యము-తలంపు-ఇరాదా.

ఆంత్రము-ప్రేఁగు-అంత్డీ.

ఆంధసికుఁడు-వంటవాఁడు-బావర్చీ.

ఆఁకలి-క్షుత్తు-భూక్.

ఆడంగులు-స్త్రీలు-ఔరాత్.

ఆఁడుతోఁడు-చెలియలు-బహన్.

ఆఁడుది-ఆఁడది-ఔరత్.

ఆఁడుపడుచు-కూఁతురు-బేటీ.

ఆఁడుపుట్టువు-స్త్రీ-ఔరత్.

ఆకలనము-కోరిక-ఖాహష్.

ఆకల్పము-కల్పనము-ఈజాద్.

ఆకసము-ఆకాశము-ఆస్మాన్.

ఆకస్మికము-అకస్మాత్తుగా-యకాయక్.

ఆకారపూజ్యుఁడు-మూర్ఖుఁడు-జాహిల్.

ఆకారము-రూపము-సూరత్.

ఆకారవంతుఁడు }
ఆకారి } సుందరుఁడు-హసీన్.

ఆకాశము-మిన్ను-ఆస్మాన్.

ఆకు-పత్రము-పత్తా.

ఆకులము-వ్యాకులము-ఫికిర్.

ఆకూతము-అభిప్రాయము-రాయె.

ఆకృతి-రూపము-సూరత్.

ఆకొత్తు-అడకొత్తులు-రోతా.

ఆక్రందము- }
ఆక్రందనము- } ఏడ్పు-రోనా.

ఆక్రందుఁడు-స్నేహితుఁడు-దోస్తు.

ఆక్రమణము-ఆక్రమించుట-గసబ్ కర్నా.

ఆఖనికము— { పంది—సువ్వర్.
ఎలుక—చూహా.

ఆఖనికుఁడు—కన్నపుదొంగ—నకబ్ జేఁ.

ఆఖుభుక్కు—పిల్లి—బిల్లీ.

ఆఖువు— { ఎలుక—చూహా.
పందికొక్కు—ఘూఁస్.

ఆఖేటకుఁడు—వేఁటకాఁడు—షికారీ.

ఆఖేటము—వేఁట—షికార్.

ఆఖ్య—పేరు—నాం.

ఆగారము—ఇల్లు—ఘర్.

ఆగువు—అంగీకారము—రజామందీ.

ఆగ్రహము— { కోపము—గుస్సా.
అక్రమము—బేజా.

ఆఘాటము—మేర—హద్.

ఆచరణము—నడత—తరీకా.

ఆచామము—గంజి—పీచ్.

ఆచారము—పద్ధతి—తరీకా.

ఆజ్ఞాపనము—ఆనతి—హుకుం.

ఆజ్యము—నెయ్యి—ఘీ.

ఆటుపోటు—బాధ—తక్లీఫ్.

ఆటోపము— { వేగిరపాటు—జల్దీ.
గర్వము—గురూరీ.

ఆడ—అక్కడ—ఉస్‌జగః.

ఆడిక—
ఆడికోడలు } నింద—తొహమత్.

ఆఢ్యుఁడు-సంపన్నుఁడు-తవంగర్.

ఆణికాఁడు-మర్మజ్ఞుఁడు-రాజ్దార్.

ఆణిపూస- } ముత్యము.
ఆణిముత్తెము- }

ఆతపత్రము-గొడుగు-ఛత్రీ.

ఆతపము-ఎండ-ధూప్.

ఆతపవారణము-గొడుగు-ఛత్రీ.

ఆతర్పణము-తనివి-కినాఅత్.

ఆత్మాశి-చేఁప-మచ్ఛీ.

ఆత్మీయము-స్వంతముది-జాతీ.

ఆత్రము- } త్వర-జల్దీ.
} విపత్తు-ముసీబత్.

ఆది-మొదలు-అవ్వల్.

ఆదీనము- } అలసట-తకాణ్.
} దుఃఖము-రంజ్.

ఆదుర్ద-భయము-డర్.

ఆదేశము-ఆజ్ఞ-హుకుం.

ఆరళము- } తప్పెట-థప్లీ.
} మద్దెల మిర్ధంగ్.

ఆనతి-ఆజ్ఞ-హుకుం.

ఆననము-ముఖము-ముః.

ఆనపకాయ-సొరకాయ-కద్దూ.

ఆభీలము- } భయంకరము-ఖౌఫ్నాక్.
} బాధ-తక్లీఫ్.

ఆమంత్రణము- }
ఆమతి- } పిలుపు-తల్బీ.
ఆమతింపు= }

ఆమము- } పచ్చి-కచ్చా.
} రోగము-బీమారీ.

ఆమయము-రోగము-బీమారీ.

ఆమాశయము-కడుపు-పేట్.

ఆమిక-మదము-మస్తీ.

ఆమిషము } మాంసము-గోష్తు.
} లంచేము-రుష్వత్.

ఆము- } మదము-మస్తీ.
} కోరిక-ఖాహిష్.

అమూలాగ్రము-పూర్తిగ-పూరా.

ఆమె-భార్య-జోరూ.

ఆమెత-విందు-దావత్.

ఆమోదము- } సంతసము-ఖుషీ.
} పరిమళము-ఖుష్బో.

ఆయతనము- } ఇల్లు-ఘర్.
} గుడి-దేవల్.

ఆయము- } మర్మము-రాజ్.
} అశ్వశాల-అస్తబల్.
} లాభము-నఫా.

ఆయల్లకము- } విరహము-ఇష్క్.
} కోరిక-ఖాహిష్.

ఆయసము-ఇనుము-లోహా.

ఆయామము-నిడుపు-లంబా.

ఆయాసము-శ్రమ-తక్లీఫ్.

ఆయితము- } సిద్ధము-తయ్యార్.
ఆయుత్తము- }

ఆయిదము-అయుధము-హాత్యార్.

ఆయోధనము-యుద్ధము-జంగ్.

ఆరంబము } ఆరంభము-షురూ.
} వ్యవసాయము-జిరాఅత్.

ఆరవము-నినదము-ఆవాజ్.

ఆరామికుఁడు-తోఁటవాఁడు-మాలీ.

ఆరాళికుఁడు-వంటవాఁడు-బావర్చీ.

ఆరావము-ధ్వని-ఆవాజ్.

ఆర్జనము-సంపాదనము-కమాయి.

ఆర్జవము-మంచినడత-నేక్చాల్.

ఆర్తత్వము-బాధ-తక్లీఫ్,

ఆర్తుఁడు-దుఃఖితుఁడు-రంజేదా.

ఆర్ద్రికము-అల్లము-అద్రక్.

ఆలము-యుద్ధము-లడై.

ఆలయము- } ఇల్లు-ఘర్,
} గుడి-దేవల్.

ఆలతేఁడు-ఎద్దు-బైల్.

ఆలి-అపహాస్యము-ఠట్టా.

ఆవిష్కరణము-వెల్లడి-జాహర్.

ఆవు-గోవు-గాయి.

ఆశుగము- బాణము-తీర్. / గాలి-హవా.

ఆశువు-వేగము-తేజీ.

ఆశుశుక్షణి-అగ్ని-అంగార్.

ఆశోత్తరము-కోరిక-ఆర్జూ.

ఆశౌచము-అశుచిత్వము-నాపాక్.

ఆశ్చర్యము-అచ్చెరువు-తాజ్జుబ్.

ఆశ్రయము-ప్రాపు-జేరెసాయా.

ఆసవము- తేనె-షహద్. / కల్లు-సేందీ.

ఆసాది-మాదిగవాఁడు-ఢేడ్.

ఆసామి-ఉద్యోగము-బహోదా.

ఆస్కందనము- యుద్ధము-లడై. / తిరస్కారము-హికారత్.

ఆస్తరణము- / ఆస్తరము- పఱుపు-బిఛోనా.

ఆస్తికాఁడు- / ఆస్తికాఁపు- ధనవంతుఁడు-తవంగర్.

ఆస్రవము-అలసట-తకాణ్.

ఆహాకము-కుదువ-రెహాణ్.

ఆహవము-యుద్ధము-లడై.

ఆహారము-వంటకము-ఖానా.

ఆహ్లాదము-సంతసము-ఖుషీ.

ఆహ్వా- / ఆహ్వాయము పేరు-నాం.

ఆళి— } పంక్తి—కతార్.
తేలు—బిచ్చూ.

ఆళిందకి—ఉడుత—గిలేరీ.

ఇ

ఇంక—ఇఁక—ఇఅబ్.

ఇంకువ— } గుఱుతు—నిషాణ్.
స్థలము—జగః.

ఇంగము— } అభిప్రాయము—ఇరాదా.
గురుతు—నిషాణ్.
ఆశ్చర్యము—తాజ్జుబ్.

ఇంగలము—అగ్ని—అంగార్.

ఇంగాలము—బొగ్గు—కోల్సా.

ఇంగితము—అభిప్రాయము—రాయె.

ఇంచించుక—కొంచెకొంచెము—థోడాథోడా

ఇందుఁడు—చంద్రుఁడు—చాంద్.

ఇంధనము—వంటచెఱుకు—లక్డీ.

ఇంపు—
ఇంబు } ఇచ్ఛ—ఖాహిష్.

ఇక్క—ఇల్లు—ఘుర్.

ఇక్కట్టు—సంకటము—తక్లీఫ్.

ఇక్కడ—ఈచోటు—ఇన్‌జగః.

ఇగము— } శైత్యము—సర్దీ.
హిమము—బరఫ్.

ఇగురుఁబోఁడి—స్త్రీ—ఔరత్.

ఇచ్చకము—ప్రియవచనము—షీరీన్ కలాం.

ఇచ్చగింత-అంగీకారము-రజామందీ.

ఇజేకు-శ్రమము-తక్లీఫ్.

ఇట-ఇక్కడ-ఇన్ జగః.

ఇటువలె-ఈలాగు-ఇన్ తరః.

ఇట్టలము-మిక్కిలి-బహుత్,

ఇట్టు-
ఇట్టులు- } ఈప్రకారము-ఇన్ తరః.
ఇటువలె-

ఇతఃపరము-ఇఁక మీఁద-ఆయిందా.

ఇతరుఁడు= } అన్యుఁడు-గైర్.
అధముఁడు-రజీల్.

ఇత్వరము-ఆఁబోఁతు-ఖుల్లా.

ఇత్వరి-జార స్త్రీ-ఫాహాషా.

ఇధ్మము-వంట చెఱుకు-లక్ డీ.

ఇనుఁడు- } రాజు-బాదుషా.
సూర్యుఁడు - సూరిజ్.

ఇనుమడి-ద్విగుణము-దుచెంద్.

ఇనుమిక్కిలి-అత్యధికము-బహుత్ జియాదా.

ఇభము-ఏనుఁగు-హాతీ.

ఇభ్య-ఆఁడేనుఁగు-హాత్నీ.

ఇమ్మడి-ద్విగుణము-దుచెంద్.

ఇమ్ము- } స్థానము-జగః.
సుఖము-ఆరాం.

ఇయ్యకోలు-అంగీకారము-రజామందీ.

ఇర- { నీళ్లు-పానీ.
కల్లు-సేందీ.
మాట-బాత్.
భూమి-జమీన్. }

ఇరవు-స్థానము-జగః.

ఇరస్యము.
ఇరస్య. } అసూయ-హసద్.

ఇరింగణము-వడిగాలి-తూఫాన్.

ఇరు-రెండు-దో.

ఇరులు-చీఁకటి-అంధేరా.

ఇరులుగొంగ-సూర్యుఁడు-సూరిజ్.

ఇరువంకల-రెండుప్రక్కల-దోతరఫ్.

ఇఱ్ఱి-జింక-హరణ్.

ఇఱుకటము-
ఇఱుకాటము- } ఇఱుకచోటు-తంగ్ జగః.

ఇల-భూమి-జమీన్.

ఇలవరము-గుడిసె-ఝోంప్డీ.

ఇలాపతి-రాజు-బాదుషా.

ఇలాయి- { హంస-హన్స.
చుట్టనత్తులువేసెడి పొడవుపదివిటః-హిలాల్. }

ఇలారవము-గుడిసె-ఝోంప్డీ.

ఇల్లామల్లి-కొండీఁడు-చుగుల్ ఖోర్.

ఇల్వడి-మంచినడత-నేక్ చాల్.

ఇవక } చలువ-సర్దీ
ఇవతాళంపు }

ఇవము-హిమము-బరఫ్.

ఇవము మేవరి-సూర్యుఁడు-సూరిజ్.

ఇవల-ఈవల-ఇధర్.

ఇవురు-ఇగురు-మోఁడ్.

ఇషణము-కోరిక-ఖాహిష్.

ఇషువు-బాణము-తీర్.

ఇష్టక-ఇటిక-ఈఁట్.

ఇష్టాపూర్తము-మంచిపని-నేక్ కాం.

ఇష్టి-కోరిక-ఖాహిష్.

ఇష్టిక-ఇటిక-ఈఁట్.

ఇష్టుఁడు-చెలికాఁడు-దోస్తు.

ఇష్వాసము-ధనుస్సు-కమాన్.

ఇనుమంత-కొంచెము-థోడా.

ఇసుము-ఇసుక-రేతీ.

ఇస్తువు-ఆస్త్రీ-జానామెదాడ్.

ఇహము-ఇహలోకము-దున్యా.

ఇళ-ఆవు-గాయి.

ఈ.

ఈంఁడ్రవాఁడు-ఈడిగవాఁడు-కలాల్.

ఈఁగ-మక్షిక-మక్షీ.

ఈఁటె-బల్లెము-బర్చి.

ఈఁటెకాఁడు-బల్లెఁపువాఁడు-బర్చిబర్దార్.

ఈఁత-ఈఁతచెట్టు-సేందీకాఝాడ్.

ఈఁతకాఁడు-ఈఁదెడువాఁడు-తీరాక్.

ఈఁద-చలిగాలి-ఠండీహవా.

ఈఁదు { ఈఁతచెట్టు-సేందీకాఝాడ్.
గాలి-హవా.

ఈకడ-ఇచ్చోట-ఇస్‌జగః.

ఈకువ-తడి-తర్.

ఈకోలు-అంగీకారము-రజామంది.

ఈక్షణము-కన్ను-ఆఁఖ్

ఈగడ-జాడ-నిషాన్.

ఈగి-ఈవి-సఖావత్.

ఈగికాఁడు-త్యాగి-సఖీ.

ఈచ-సన్నము-బారీక్.

ఈటు-వ్యర్థము-ఫుజూల్.

ఈడ { ఇచ్చోట-ఇస్‌జగః.
వయస్సు-ఉమర్.

ఈడు { సమానము-మసావి.
వయస్సు-ఉమర్.

ఈడుప్రాయము-యవ్వనము-జవాని.

ఈదురు-సుడిగాలి-తూఫాన్.

ఈప్స-కోరిక-ఖాహిష్.

ఈబరి-నిష్ప్రయోజకుఁడు-ఫుజూల్‌మనుష్.

ఈమిరి-తడి-తర్.

ఈము-ఇమము-బరఫ్.

ఈయ-అపేక్ష-ఖాహిష్.

ఈయకోలు-అంగీకారము-రజామందీ.

ఈయది-ఇది-ఏ.

ఈరస { కోపము-గుస్సా.
పగ-దుష్మనీ.

ఈరాలు-పండ్రెండు-బారా.

ఈరిక-మొలక-మోడ్.

ఈరు-అల్పము-థోడా.

ఈరులు }
ఈరువు } మాంసము-గోష్త్.

ఈరేడు-పదునాల్గు-చౌదా.

ఈరేను-పది-దస్.

ఈర్మము-గాయము-జఖం.

ఈర్ష్య-ఓర్వలేమి-తాస్సుబ్.

ఈల-సిగ్గు-షరం.

ఈలువు-మానము-అస్మత్.

ఈవరి-ఈవికాఁడు-సఖీ.

ఈవి-ఈగి-సఖావత్.

ఈవికాఁడు-దాత-సఖీ.

ఈవు-నీవు-తుం.

ఈశానము-వెల్తురు-రోష్నీ.

ఈశుఁడు-రాజు-బాదుషా.

ఈశ్వరుఁడు-ప్రభువు-మాలిక్.

ఈసడము-నింద-తోహమత్.

ఈసు { కోపము-గుస్సా.
వైరము-దుష్మనీ.

ఈహ-కోరిక-ఖాహిష్.

ఈహామృగము-తోఁడేలు-గీదడ్.

ఉ

ఉంగ్రము-ఉంగరము-అంగోఠీ.

ఉండ్ర-గుండ్రము-గోల్.

ఉందురము- } ఎలుక-చూహా.
ఉందురువు- }

ఉంబళము- } జాగీరు-జాగీర్.
ఉంబళి- }

ఉక్క-వేడి. హరారత్.

ఉక్కడీడు-శూరుడు-షుజా.

ఉక్కణము-రక్షణము-హిఫాజత్.

ఉక్కరి-శౌర్యవంతుడు-షుజా.

ఉక్కస-దగ్గు-ఖాసి.

ఉక్కివము-కపటము-కీనా.

ఉక్కివుడు-శత్రుతుడు-షరీర్.

ఉక్కీడు-మూర్ఖుడు-జాహిల్.

ఉక్కు- { శౌర్యము-షుజాఅత్.
దృఢత్వము-ఇస్తెక్లాల్.

ఉక్షము-ఎద్దు-బైల్.

ఉగ్మలి-స్త్రీ-ఔరత్.

ఉచ్చు-ఉరి-ఫాంసీ.

ఉభ్రయము- } పొడవు-లంబా.
ఉభ్రాయము- }

ఉటంకము-సంగ్రహము-ఖులాసా.

ఉటము- { ఆకు-పత్తా.
గడ్డి-ఘాస్.

ఉడుకు-తాపము-గర్మీ.

ఉడుపము- } చంద్రుడు-చాంద్.
ఉడుపుఁడు- }

ఉత్కరము-సమూహము-కాఫిలా.

ఉత్కలిక-కోరిక-ఖాహిష్.

ఉత్కోచకుఁడు-లంచముగొను వాఁడు-రాషీ.

ఉత్కోచము-లంచము-రుష్వత్.

ఉత్తమము-శ్రేష్ఠము-ఉందా.

ఉత్తమాంగము-తల-సర్.

ఉత్తరణము-దాఁటుట-ఉబూర్.

ఉత్తరము-జాబు-ఖత్.

ఉత్తరువు- { సెలవు-ఇజాజత్.
ఆజ్ఞ-హుకుం.

ఉత్తలము- { వ్యత్యాసము-ముఖాలెఫత్.
త్వర-జల్ది.
భయము-డర్.

ఉత్తేజనము-ప్రేరేఁచుట-తర్గీబ్ దేనా.

ఉత్పతనము-పుట్టుక-పైదాయష్.

ఉత్పాటనము-పెరుకుట-ఉఖాడ్నా.

ఉత్పాతము-అవశకునము-బద్ షుగూన్.

ఉత్సంగము-తొడ-రాన్.

ఉత్సవము- { పండుగ-ఈద్.
కోపము-గుస్సా.
గర్వము-గురూర్.

ఉత్సాహము- { ప్రయత్నము-తద్బీర్.
సంతోషము-ఖుషీ.

ఉత్సేకము-గర్వము-గురూర్.

ఉదంతము-సంగతి-కైఫియత్.

ఉదంతుఁడు-వర్తకుఁడు-తాజర్.

ఉదకము-జలము-పానీ.

ఉదధి-సముద్రము-దర్యా.

ఉదధీరము-తగరము-కథ్థీల్.

ఉదన్వంతము-సముద్రము-దర్యా.

ఉదము-ఉదకము-పానీ.

ఉదపానము-కూపము-కుఁవ్వా.

ఉదరంభరి-స్వలాభమును పాటించెడివాఁడు-ఖుద్గరజ్.

ఉదరము - కడుపు-పేట్.
యుద్ధము-జంగ్.

ఉదరి-భయము-డర్.

ఉదవసితము-ఇల్లు-ఘర్.

ఉదాకరము-సముద్రము-దర్యా.

ఉదాసీనుఁడు-అక్కఱలేనివాఁడు-బేగరజ్.

ఉదాస్థితుఁడు-వాకిటికావలివాఁడు-దర్వాన్.

ఉదూఖలము-ఱోలు-ఊఖ్లీ.

ఉద్దంశము-నల్లి-ఖట్మల్.

ఉద్ద-మిక్కిలి-జియాదా.

ఉద్యమము-యత్నము-తద్బీర్.

ఉద్వాహము-పెండ్లి-షాదీ.

ఉద్వృతి -
ఉద్వృత్తి- గర్వము-గురూర్.
ఉద్ధతి-

ఉద్ఘర్షము- }
ఉద్ధవము- } పండుగు-ఈద్.

ఉద్ధానము-ప్రొయ్యి-చూలః.

ఉన్మార్గము-చెడ్డనడత-బద్‌చాల్.

ఉన్మేషము-వికాసము-రౌనక్.

ఉపకంఠము-సమీపము-కరీబ్.

ఉపకారము-మేలు-నేకీ.

ఉపకృతి-ఉపకారము-నెకీ.

ఉపక్రోశము-నింద-తౌహమత్.

ఉపకర్త-ఉపకారి-నేక్‌నఫ్స్.

ఉపకర్ణిక-వదంతి-పుకారా.

ఉపకృతి-మేలు-నేకీ.

ఉపచరము-చికిత్స-ఇలాజ్

ఉపదర్శనము-వ్యాఖ్యానము-షరః.

ఉపపత్తి- { కారణము-సబబ్.
{ కలిమి-దౌలత్.
{ నిదర్శనము-తంసీల్.

ఉపప్రాతము-ఆపద-ముసీబత్.

ఉపప్రదానము-లంచము-రుష్వత్.

ఉపభోగము-అనుభవము-తజ్రుబా.

ఉపమ-ఉపాయము-తద్బీర్.

ఉపమితి-ఉపమానము-నజీర్.

ఉపయమము- }
ఉపయామము- } పెండ్లి-షాదీ.

ఉపరాగము— అన్యాయము-బేయిన్సాఫీ.
వ్యసనము-షికర్.

ఉపలంభము-అనుభవము-తజ్రుబా.

ఉపలబ్ధి— బుద్ధి-దిల్.
తెలివి-అకల్.

ఉపలభ-తెలివి-అకల్.

ఉపవస్తము—
ఉపవాసము— ఉపవాసము-ఫాకా.

ఉపాంతము— మూల-కోన.
సమీపము-కరీబ్.

ఉపాంశువు-ఏకాంతము-తన్హాయి.

ఉపాధి-కపటము-కీనా.

ఉపాధ్యాయుఁడు-బజ్జ-ఉస్తాద్.

ఉపాయనము—
ఉపారము— కానుక-తోహఫా.

ఉప్పరము-ఆకాశము-ఆస్మాన్.

ఉప్పరిగ-మేడ-బంగ్లా.

ఉప్పలి-కీఁడు-బదీ.

ఉప్పళము-సముద్రము-దర్యా.

ఉప్పు-లవణము-నమక్.

ఉబుకు-వృద్ధి-తరక్కీ.

ఉమ్మలిక—
ఉమ్మలికము— దుఃఖము-రంజ్.

ఉయ్యల—
ఉయ్యెల— ఉయ్యాల-ఝూలా.

ఉరణము-
ఉరభ్రము- } పొట్టేలు-పోట్లా.

ఉరము- { ఱొమ్ము-ఛాతీ.
మంచి-ఉందా.

ఉరరీకృతి-అంగీకారము-రజామందీ.

ఉరవు-అధికము-జియాదా.

ఉరశ్ఛదము-
ఉరస్త్రాణము- } కవచము-జిరఃబక్తర్.

ఉర్వి-భూమి-జమీన్.

ఉరస్యుఁడు-స్వంతకొడుకు-సుల్బీబేటా.

ఉరోజము-కుచము-పిస్తాఁ.

ఉలవు-సౌందర్యము-ఖూబ్ సూరతీ.

ఉఱిది-వడిగల-తేజీ.

ఉల్లము-హృదయము-దిల్.

ఉల్లసము-
ఉల్లాసము- } సంతోషము-ఖుషీ.

ఉల్లి-నీరుల్లి-ప్యాజ్.

ఉష్ణీషము-తలగుడ్డ-దస్తార్.

ఉవిద-స్త్రీ-ఔరత్.

ఉషితము-చలిది-తోషా.

ఉష్ట్రము-ఒంటె-ఊఁట్.

ఉసురు-ప్రాణము-జాన్.

ఉసులు-సుఖము-ఆరాం.

ఉస్ర-ఆవు-గాయి.

ఉస్రము-ఎద్దు-బైల్.

ఊ

ఊంచముట్టు-బొత్తుగా-బిల్కుల్.
ఊడిగము-సేవ-ఖిద్మత్.
ఊంతకోల-చేతికఱ్ఱ-ఆసా.
ఊధస్యము-పాలు-దూధ్.
ఊనము-లోపము-కమీ.
ఊనిక-దిటవు-హిమ్మత్.
ఊబ-నపుంసకుఁడు-హిజ్డా.
ఊబి-బురద-కీచడ్.

ఊరవ్యుడు-
ఊరుజుఁడు- } కోమటి-బన్యా.

ఊర్ణాయువు- { పొట్టేలు-పోట్లా. / కంబళి-కమ్మల్.

ఊర్మి- { అల-లహర్. / ఉమ్మి-థూక్. / నొప్పి-దర్దు. / పరంపర-శిల్శిలా.

ఊర్మిక-ఉంగరము-అంగోఠీ.
ఊర్మిమాలి-సముద్రము-దర్యా.
ఊషణము-మిరియాలు-కాలీమిర్చి.
ఊష్మకము-వేసవికాలము-గర్మా.
ఊష్మము-ఎండ-ధూప్.
ఊష్మలత్వము-వేఁడిమి-గర్మీ.

ఋ

ఋక్థము-ధనము-దౌలత్.

ఋక్షము - { నక్షత్రము-సితారా. / ఎలుఁగుగొడ్డు-రీచ్.

ఋణము-అప్పు-కరజ్.

ఋణి-
ఋణికుఁడు- } అప్పుజేసినవాఁడు-కరజ్‌దార్.

ఋద్ధి-సమృద్ధి-కాఫీ.

ఋశ్యము-మనుఁబోతు-సాంబర్.

ఋషభి-ముండ-బేవా.

ఋష్టి-ఈఁటె-బర్చి.

ఎ

ఎకసకెము-
ఎకసక్కియము- } అపహాస్యము-థట్టా
ఎకసక్కెము-

ఎకిమీఁడు-రాజు-బాదుషా.

ఎకిరింత-వాహనము-సవారీ.

ఎక్కుడుమెకము-ఏనుఁగు-హాతీ.

ఎగపు-గర్వము-గురూరీ.

ఎగుదల-వృద్ధి-తరక్కీ.

ఎడగడ్డ-బడ్డు-కినారా.

ఎడదవ్వు-అతిదూరము-బహుత్ దూర్.

ఎడపక-సంతతము-ముదాం.

ఎడము- { సమయము-వఖ్తు.
అవకాశము-ఫుర్సత్.
చోటు-జగహ. }

ఎడనీరు-లేంకాయనీరు-నారియల్ కాపానీ.

ఎడపదడప-అప్పుడప్పుడు-కభీకభీ.

ఎడయిక-వియోగము-జుదాయీ.

ఎడరు- { ఆపద-ముశీబత్.
భంగము-ఖలల్.

ఎడవాఁడు-అన్యుఁడు-గైర్.

ఎడవు-దూరము-దూర్.

ఎడాగి-చెట్లులేని విశాలస్థలము-మైదాన్.

ఎడ్డ-హృదయము-దిల్.

ఎడ్డమి-ఆపద-ముశీబత్.

ఎడ్డము-నిరోధము-రోక్.

ఎడ్డియ- } మూర్ఖుఁడు-జాహిల్.
ఎడ్డై-

ఎత్తుగడ-ఉపాయము-తద్బీర్.

ఎద-హృదయము-దిల్.

ఎదిరి-శత్రువు-దుష్మన్.

ఎదురుకోలు-ఎదురేగుట-ఇస్తెక్బాల్.

ఎద్దు-వృషభము-బైల్.

ఎద్దడి-దరిద్రము-ఇఫ్లాస్.

ఎన-సమానము-బరాబరీ.

ఎనయిక- { సామ్యము-మిసాల్.
పొందిక-ఇత్తెఫాక్.

ఎనుపసరము- } బఱ్ఱె-భైఁస్.
ఎనుపెంటి-

ఎనుపోతు-దున్నపోతు-ఖుల్గా.

ఎనుము-బఱ్ఱె-భైఁస్.

ఎమ్ము- } ఎముక-హాడ్డీ.
ఎమ్ముక-

ఎమ్మె-అందము-హుస్న్.

ఎర-ఆహారము-ఖురాక్.

ఎరచి-మాంసము-గోష్తు.

ఎఱక - { ఱెక్క-పర్.
భుజము-బాజూ. }

ఎఱచి-మాంసము-గోష్తు.

ఎఱుక-తెలివి-ఇల్మ్.

ఎలరు-మిక్కిలి-జియాదా.

ఎల్ల - { పొలిమేర-సర్‌హద్.
అంత-సబ్. }

ఎల్లరు-అందరు-సబ్ లోగ్.

ఎల్లి-ఱేపు-కల్.

ఎసలిక-తీరిక-ఫుర్సత్.

ఏ

ఏఁకట-చాలాయపేఁకు-బహుత్ షౌక్.

ఏఁపు-బాధ-తక్లీఫ్.

ఏకకుఁడు-అసహాయుఁడు-బేమురబ్బీ,

ఏకాగ్రుఁడు-స్థిరచిత్తుఁడు-ముస్తకిల్ మిజాజ్.

ఏకీభావము-ఐక్యము-ఇత్తెఫాక్.

ఏగుడు-ప్రయాణము-సఫర్.

ఏటిఱేఁడు-సముద్రుఁడు-దర్యా.

ఏడాగోడము-విరోధము-మొఖాలెఫత్.

ఏఁడాది-ఏఁడు-బరస్.

ఏదుఁడు-బధిరుఁడు-గూంగా.

ఏణి-జింక-హరణ్.

ఏనాదము-సముద్రతీరము-దర్యాకాకినారా.

ఏనికతిండి-సింహము-షర్జా.

ఏపి-కుక్క-కుత్తా.

ఏపు-ఆధిక్యము-తరక్కీ.

ఏమరుపాటు-అకస్మాత్తుగా-యకాయక్.

ఏరాళము-లెక్కలేని-బేహిసాబ్.

ఏరుపాటు-, ఏర్పాటు- } నిర్ణయము-తఅయ్యున్.

ఏలువ-దేశము-ముల్కు.

ఏలిక-, ఏలినవాఁడు- } రాజు-బాదుషా.

ఏసట-ఆసక్తి-ఆర్జూ.

ఏహస్సు-కోపము-గుస్సా.

ఐ

ఐకకంఠ్యము-ఏకకంఠత్వము-హాంకిలాం.

ఐకపత్యము-సర్వాధికారము-ఆంయె [illegible].

ఐంద్రి-కాకి-కవ్వా.

ఐపు- { తప్పు-గలతీ. / దోషము-గునః. / జోడ-పత్తా.

ఐరావతి-మెరవు-చమక్.

ఐశ్వర్యము-సంపద-డౌలత్.

ఒ

ఒంజలి-కార్యము-కాం.

ఒంజిలి-దుఃఖము-రంజ్.

ఒంటని వాఁడు-శత్రువు-దుష్మన్.

ఒంటికంటిగాము-చుక్క-సితారా.

ఒంటికాఁడు-పంది-సువ్వర్.

ఒంటిపాటు-ఏకాంతము-తన్హాయి.

ఒంటియ- } లొట్టిపిట్ట-ఊఁట్.
ఒంటె- }

ఒండు-అన్యము-గైర్.

ఒందలి- { దుఃఖము-రంజ్.
{ కీడు-బదీ.

ఒచ్చెము-కొఱంత-కమీ.

ఒజ్జ-ఉపాధ్యాయుఁడు-ఉస్తాద్.

ఒట్టు- { ఆన-కసం.
{ శపథము-షర్తు.

ఒడఁబడిక- } సమ్మతి-రాజీ.
ఒడంబడిక- }

ఒడిసె-చిల్లి-సురాఖ్.

ఒడిమి- } ధనము-దౌలత్.
ఒడమి- }

ఒడయుఁడు- } మగఁడు-షౌహర్.
ఒడయఁడు- }

ఒడలు-దేహము-జిసం.

ఒడికము – ఉపాయము–తద్బీర్.
అందము–హూన్ను.

ఒడుదొడుకు–సమము కామి–బేమిసాల్.

ఒడుపు–లాభము–నఫా.

ఒడ్డనము–పందెము–షర్తు.

ఒడ్డారము–ద్వేషము–దుష్మనీ.

ఒడ్డిమి– పందెము–షర్తు.

ఒడ్డు– ఒడ్డు–కినారా.

ఒడ్డు–అన్యుఁడు–గైర్.

ఒప్పమి– కీఁడు–బదీ.
తప్పు–కుసూర్.
విరోధము–మొఖాలెఫత్.

ఒప్పరము–జలదారి–మోరీ.

ఒప్పరికము–ఉపేక్ష–బేపర్వా.

ఒప్పిదము– అంగీకారము–రజామంద్.
అందము–హూన్ను.
విధము–తరః.

ఒప్పులాఁడి–చక్కని స్త్రీ–హాశీనా.

ఒయ్యన–మెల్లఁగ–ఆహిస్తా.

ఒయ్యారము–గర్వము–గురూరీ.

ఒర–సామ్యము–మిసాల్.

ఒరయిక–స్నేహము–దోస్తీ.

ఒరిమ–ఐకమత్యము–ఇత్తెఫాక్.

ఒరిమిక–వినయము–తహజీబ్.

ఒరుదలకాఁడు–కొండీఁడు–చుగుల్ఖోర్.

ఒఱకము – పల్లము – గఢా.

ఒఱటు – దుశ్శీలుఁడు – బద్‌చాల్.

ఒఱపరి – సుందరుఁడు – హశీన్.

ఒల్లియ –
ఒల్లె – } వస్త్రము – కప్డా.

ఒళవు – మర్మము – రాజ్.

ఒళ్లు – ఒడలు – జిసం.

ఓ

ఓకము – { ఇల్లు – ఘర్.
స్థానము – జగః.

ఓకర – వాంతి – ఖయి.

ఓకస్సు – { స్థానము – జగః
ఇల్లు – ఘర్.

ఓకిలి – ఓకర – ఖయి.

ఓగాత్యము – అశుభము – నాముబారక్.

ఓగిరము – అన్నము – ఖానా.

ఓగు – { కీడు – బదీ.
మూర్ఖుఁడు – జాహిల్.

ఓఘము – సమూహము – కాఫిలా.

ఓజస్సు { తేజస్సు – రౌనక్.
బలము – తాకత్.
పరాక్రమము – షుజాఅత్.
ఎండ – ధూప్.
వెలుఁగు – రోష్నీ.
సంతోషము – ఖుషీ.

విధము-తరః.

ఓజ్జ { భయము-డర్.
ఉత్సాహము-ఖుషీ.

ఓజా-ఉపాధ్యాయుఁడు-ఉస్తాద్.

ఓటమి-భయము-డర్.

ఓటము-అపజయము-శికస్త్.

ఓఢ్యాణము-ఒడ్డాణము-కను[illegible].

ఓధనము-అన్నము-ఖానా.

ఓపరానివాఁడు { రోగి-మరీజ్.
ఓపలేనివాఁడు

ఓయిరము-అన్నము-ఖానా.

ఓరవలి-వన్నెబట్ట-రంగ్ కపడా.

ఓరమి-ఓర్పు-సబర్.

ఓరుపరి-సహించువాఁడు-సాబర్.

ఓరుపు { క్షమ-సబర్.
ఓర్పు { జయము-ఫతః.

ఓషము-కాలుట-జల్నా.

ఓష్ఠము-పెదవి-హోంట్.

ఓహాటము-వెనుదీయుట-పీ[illegible].

ఔ

ఔగాములు-కలిమిలేములు-ము[illegible].

ఔజసికుఁడు-శూరుఁడు-షుజా.

ఔజీ-కాలువ-నాలా.

ఔత్కృష్ట్యము-మేలు-నేకీ.

ఔదనికుఁడు-వంటవాఁడు-బావర్చీ.

ఔదరికుఁడు-పొట్టపోసికొనువాఁడు-ఖుద్ గరజ్.

ఔదల-తల-సర్.

ఔదార్యము-ఉదారత్వము-సఖావత్.

ఔసు-కాలువ-నాలా.

ఔపయికము-యుక్తము-బజా.

ఔపవస్త్రము-ఉపవాసము-ఫాకా.

ఔరసుఁడు-పెండ్లామునకుఁబుట్టినవాఁడు-సుల్బీబేటా.

ఔషధము-మందు-దవా.

ఔషసి-ప్రాతఃకాలము-అలస్సుబః.

ఔష్ణ్యము-వేఁడి-గర్మీ.

ఔసు-అందము-హుస్న్.

ఔసుకాఁడు-సుందరుఁడు-హుస్నీ.

క

కంకటము-కవచము-జిరహ్బక్తర్.

కంకటి-మంచము-పలంగ్.

కంకతము
కంకతిక } దువ్వెన-కంగీ.

కంకపత్రము-బాణము-తీర్.

కంకాలయము-దేహము-జిస్మ్.

కంకాళము ఎముకలగూఁడు-ఢాంచా.

కంకుఁడు-కపటబ్రాహ్మణుఁడు-వేషధారి జేబ్రాహ్మణ.

కంచాళము-గట్టిము-ఘోండా.

కంగారు
కంగిస } యుద్ధము-లఢాయీ.

కంచుకము { కవచము-జిరహబక్తర్.
అవిక-చోలీ.
అంగి-అంగ్రఖా. }

కంచెల-అవిక-చోలీ.

కంచేరము-బండి-గాడీ.

కంజము-అమృతము-ఆబెహయాత్

కంజాకము-తవుడు-కోండా.

కంజా-ఒకవిధమైనపక్షి-తీతర్.

కంటకము { ముల్లు-కాంటా.
కాకి-కవ్వా.
విరుద్ధము-మొఖాలెఫత్. }

కంటకుఁడు-క్షుద్రశత్రువు-ఖరాబ్ దుష్మన్.

కంఠము-కుత్తుక-గలా.

కంతాలము { పడవ-కిష్తీ.
యుద్ధము-లడ్డై. }

కంశేరథము-పల్లకి-పాల్కీ.

కంశేరుఁడు-దరిద్రుఁడు-ముఫ్లిస్.

కండ-మాంసము-గోష్తు.

కండచక్కెర-కలకండ-మిశ్రీ.

కండనము-తవుడు-కోండా.

కండని-ఓలు-హావక్.

కండోలము-గంప-టోక్రా.

కందరము }
కందర } గుహ-దర్రా.

కందళి-టెక్కెము-ఝుండా.

కందాయము-లాభము-నఫా.

కందుకము-బంతి-గేంద్.

కందువ:
- జాడ-పతా.
- ఏకాంతము-తన్హాయి.
- సంజ్ఞ-ఇషారా.
- మనస్సు-దిల్.

కంప-ముండ్లకంప-కాఁటీ.

కందెఱ-ఱెప్ప-పలక్.

కంపము-వణఁకు-లర్జిష్.

కంపు-వాసన-బో.

కంప-తాంబూలపాత్రము-పాఁదాఁ.

కంబడి-కంబళి-కమ్మల్.

కంబళి-ఎద్దు-బైల్.

కంబు:
- సిల్లు-పాసి.
- సుఖము-ఆరాం.
- తల-సర్.

కంబువు:
- కడియము-కడా.
- ఏనుఁగు హాతీ.

కంబూకము-తెప్పడు-ఠోండా.

కకుత్తు-రాజచిహ్నము-షాహీ-అలామత్.

కకుద్మంతము-ఎద్దు-బైల్.

కకుభము-దిశ-సితారా.

కగ్గము-కత్తి-తల్వార్.

కచ-ఆఁడేనుఁగు హాత్నీ.

కచ్చితము-ఎచ్చుతక్కువలు లేక-బరాబర్.

కచ్ఛియ } కొట్లాట-ఝగ్డా.
కచ్ఛె

కచ్ఛేడము } గోఁచి-లంగోటీ.
కచ్ఛటిక

కచ్ఛపము-తాఁబేలు కఛ్వా.

కజ్జలము { కాటుక-కాజల్.
చీఁకటి-అంధేరా.

కటంకటము { అగ్ని-అంగార్.
బంగారు-సూనా.

కటకము { రాజధాని-కలమ్రూ.
కడియము-కడా.

కటము { చాఁప-బోర్యా.
పీనుఁగు-లాష్.
స్మశానము-కబ్రస్తాన్.

కటిల్లకము-కప్ప-మేఁడుక్.

కట్టెవిఱుపుమాట-కఠినపుమాట-సఖ్తుకలాం.

కఠారము } కత్తి-తల్వార్.
కఠారి

కఠిల్లకము-కప్ప-మేఁడుక్.

కడ { దిక్కు-తరఫ్.
అంతయు-సబ్.
దూరము-దూర్.
ప్రక్క-బాజూ.
సమీపము-కరీబ్.
స్థానము-జగః.
అంత్యము-ఆఖర్.

కడంగరము-గడ్డి-ఘాఁస్.

కడంబము-కూరనార-తర్కారీ.

కడఁక-యత్నము-తద్బీర్.

కడవసము-చర్మము-చమ్డా.

కడాయము-బలాత్కారము-జేబర్‌దస్తీ.

కణఁజము-గరిసె-గోదాం.

కణఁజు-కడఁజు-తీతర్.

కణయము-బల్లెము-బర్ఛీ.

కణిక-నీటిబొట్టు-కత్రా.

కణుజు-కడుజు-తీతర్.

కణ్వము-పాపము-గునః.

కత-వృత్తాంతము-కైఫియత్.

కదము-కారణము-సబబ్.

కత్తళము-కవచము-జిరఃబక్తర్.

కదంబము-గుంపు-కాఫిలా.

కద-వృత్తాంతము-కైఫియత్.

కదరము-అంసము-ఆరా.

కన్నయ్య-కన్నతండ్రి-బాప్.

కన్నటి-దుఃఖితుఁడు-గమ్‌జేదా.

కనీనకుఁడు-బాలుఁడు-లడ్కా.

కనీయుఁడు { అల్పుఁడు-రజీల్.
చిన్నవాఁడు-బచ్చా.

కనీసము-అధమము-ఆఖర్.

కనుమరి-కమ్మరి-లోహార్.

కసుము–శరము–తీర్.

కనుఱెప్ప–కంటిఱెప్ప–పలక్.

కన్నోటు–భయము–డర్.

కన్నవిటి–అంధుఁడు–అంధా.

కన్నాకు–రక్షకుఁడు–మహాఫిజ్.

కపర్దము–గవ్వ–కౌడీ.

కపాలము–తలపుర్రె–ఖోప్రీ.

కపి–కోఁతి–బందర్.

కప్రము–కర్పూరము–కాఫూర్.

కప్పిరి– { చీఁకటి–అంధేరా.
నల్లని–కాలా. }

కయ్యము–జగడము–లడై.

కయివారము–స్తోత్రము–తారీఫ్.

కయ్యాలక్రచ్చ–కలహశీలుఁడు–తఁటాబాజ్.

కర–తీరము–కినారా.

కరంకము–తల–సర్.

కరంజము–పులిగోరు–షేర్కా–నాఖూన్.

కరండము–కత్తి–తల్వార్.

కరకరి–ద్వేషము–దుష్మనీ.

కరగసము–అంపము–ఆరా.

కరటి–గజము–హాతీ.

కరణము–కారణము–వజః.

కరదము–కానుక–తోహఫా.

కరదివియ
కరదివ్వియ
కరదివ్వె
కరదీపిక } దివిటి–మష్అల్.

కపత్రము–అంపము–ఆరా.

కరరుహము–గోరు–నాఖూన్.

కరవాలము
కరవాలు
కరపేరము } కత్తి–తల్వార్.

కరి { కోఁతి–బందర్. / ఏనుఁగు–హాతీ.

కరిణి–ఆఁడేనుఁగు–హాత్నీ.

కరిమాచలము–సింహము–షర్జా.

కరిసనము–కృషి–జిరాఅత్.

కరీషము { పిడక–ఉప్లీ. / ఎరువు–ఖాద్.

కరుణ–దయ–మెహర్బానీ.

కరువలి–గాలి–హవా.

కర్కము { అద్దము–ఆయినా. / కుండ–ఘడా. / అందము–ఖూబ్ సూరతీ.

కర్దమము–పంకము–కీచడ్.

కర్పటము–వస్త్రము–కప్డా.

కర్పూరము–కప్పురము–కాఫూర్.

కర్బురము–బంగారు–సూనా.

కర్మణ్య { కూలి-మజూరీ. / జీతము-తన్ఖా.

కర్మము-పని-కాం.

కర్మయుగము-కలియుగము-కల్‌జుగ్.

కర్మసాక్షి-సూర్యుఁడు-సూరిజ్.

కరకు-కాఠిన్యము-సఖ్తి.

కఱపి-వంచకుఁడు-దగాబాజ్.

కలకంఠము-పావురము-కబూతర్.

కలధౌతము-బంగారు-సూనా.

కలభము-ఏనుఁగు-హాతీ.

కలముఁడు-దొంగ-చోర్.

కలవింకము-పిచ్చుక-చిడ్యా.

కళానిధి-చంద్రుఁడు-చాంద్.

కల్మషము { నల్లని-కాలా. / పాపము-గునా:.

కల్మారుఁడు-కమ్మరవాఁడు-లోహార్.

కల్యాణము { శుభము-ముబారక్. / పెండ్లి-షాదీ. / అందము-హుస్న్.

కల్ల { అబద్ధము-ఝూట్. / తప్పు-కుసూర్. / మోసము-దగా. / కఠినవచనము-సఖ్త్‌కలాం.

కవ-జత-జోడా.

కవచము-తప్పెట-ఢప్లీ.

కవనము-కవిత్వము-షాయిరీ.

కశ్మలము - { మలినము - గలీజ్.
మూర్ఖ - బేహోషీ.

కసటు - పాపము - అజాబ్.

కసరు - { కోపము - గుస్సా.
సిగ్గు - షరం.
తిట్టు - గాలీ.

కసి - { కోపము - గుస్సా.
కోరిక - ఖాహిష్.

కస్రిక - కత్తి - తల్వార్.

కహ్వానము - కొంగ - బగ్లా.

కళ - మూర్ఖ - బేహోషీ.

కళత్రము - { కోట - ఖిలా.
పెండ్లాము - జోరూ.
నడుము - కమర్.

కళవసము - } తోలు - చమ్డా.
కళాసము - }

కళింగ - ఆడుది - ఔరత్.

కళుకు - కాంతి - రోనక్.

కళేబరము - శరీరము - జిసం.

కాంచనము - { గుత్తము - ఖోషా.
సిల్లు - పాని.
సమయానము - మోక్కా.

కాందిశీకుడు - పారిపోయినవాడు - భాగ్నేవాలా.

కాఁక-జ్వరము-బొఖార్.

కాకలము-కాగితము-కాగజ్.

కాకిని-గవ్వ-కౌడీ.

కాకోలుఁడు-కుమ్మరి-కుమార్.

కాటకము-కఱవు-కహత్.

కాతరుఁడు-భయపడువాఁడు-డర్నేవాలా.

కాదంబరి-మద్యము-షరాబ్.

కాననము { ఇల్లు-ఘర్.
అడవి-జంగల్.

కాపరి-రక్షకుఁడు-మహాఫిజ్.

కాయము- { శరీరము-జిసం.
సమూహము-కాఫిలా.

కారు-వానకాలము-మౌసమె, బారిష్.

కార్పటికుఁడు-కోమటి-బన్యా.

కార్పణ్యము-క్రోధము-గుస్సా.

కార్పాసము-పత్తి-కపాస్.

కాలకంఠము { ఊరఁబిచ్చుక-ఖానాచిడ్యా.
నెమలి-మోర్.

కాలజ్ఞము-కోడి-మురగ్.

కాలాయసము-ఆయుస్సు-హాయాత్.

కాలిక { బొగ్గు-కోల్సా.
చీఁకటి-అంధేరా.
నలుపు-కాలా.

కాలు—పాదము—పైర్.

కాలుదివియ—దివిటీ—మష్అల్.

కాలుద్రొక్కు—వివాహము—షాది.

కాలుబలము—సేన—జమీఅత్.

కాల్యము—వేకువ—అలస్సుబః.

కాల్వ—కాలువ—నాలా.

కావరము { మదము—మస్తీ.
క్రొవ్వు—చర్బి.

కావరి—ధూర్తుడు—జాహిల్.

కాసలము—పాపము—గునః.

కావలి—రక్షణము—హిఫాజేత్.

కాశ్మీరజన్మము— }
కాశ్మీరము— } కుంకుమపువ్వు—జాఫ్రాన్.

కాశ్యపి—భూమి—జమీన్.

కాష్ఠతక్షుడు—వడ్లవాడు—బఢై.

కాష్ఠము—కఱ్ఱ—లక్డా.

కాసారము—కొలను—చష్మా.

కాసెడు—కాచువాడు—సంగతరాష్.

కాసు—ధనము—దౌలత్.

కాహళము— { కోడి—ముర్గ్.
చెడ్డది—బద్.

కాళి—బొగ్గు—కోయ్లా.

కాళింగము—ఏనుగు—హాతి.

కింకరుఁడు–పరిచారకుఁడు–ఖిద్మత్ గార్.

కింకిరాటము– }
కింకిరాతము– } చిలుక–తోతా.

కికురింత–వంచన–దగా.

కిగ్గాఁడి–అప్రయోజకుఁడు–ఫుజూల్ మర్ద్.

కిటుకు–కపటము–కీనా.

కిణ్వము–పాపము–గునహ్.

కితవుఁడు– { జూదరి–జువ్వాబాజ్.
{ వంచకుఁడు–దగాబాజ్.

కినుక– { కోపము–గుస్సా.
{ మర్మము–భేద్.

కినుపు– }
కిన్క– } కోపము–గుస్సా.

కిరము–పంది–సువ్వర్.

కిరాటుఁడు–కోమటి–బన్యా.

కిరీటి–కోడి–ముర్గ్.

కిలుకు–వంచన–దగా.

కిలాతము–గుజ్జము–ఘూంగా.

కిలింజకము– { చాఁప–బోర్యా.
{ తెర–పర్దా.

కిల్బిషము– { పాపము–గునహ్.
{ తప్పు–కుసూర్.

కిసలము– }
కిసలయము– } చిగురు–ముగుర్.

కీకటము—గుఱ్ఱము—ఘోడా.

కీకసము—ఎముక—హడ్డీ.

కీకారణ్యము—అడవి—జంగల్.

కీటకము— }
కీటము— } పురుగు—కీడా.

కీటమణి—మిడుఁగురుఁబురుగు—జిగ్నూ.

కీడు—అపకారము—బదీ.

కీనాశుఁడు—పేదవాఁడు—గరీబ్.

కీరము—చిలుక—తోతా.

కీరవాణి—స్త్రీ—ఔరత్.

కీర్తి—యశము—నేక్‌నామీ.

కీలకము—మర్మము—రాజ్.

కీలాలము—నెత్తురు—లహూ.

కుంక— { చిన్న—ఛోటా.
{ దౌర్భాగ్యుఁడు—బద్‌ఖిస్మత్.

కుంచితము—వక్రము—టేడా.

కుంజరము— { ఏనుఁగు—హాతీ.
{ వెంట్రుక—బాల్.

కుంఠుఁడు—మూర్ఖుఁడు—బేవకూఫ్.

కుండలము—త్రాడు—రస్సీ.

కుండలి—పాము—సాఁప్.

కుంతము—ఈఁటె—బర్ఛీ.

కుంతలము— { వెంట్రుక—బాల్. / నాఁగలి—హల్.

కుందకము—అభ్యంతరము—ముమానెఅత్.

కుందారము—పంది—సువ్వర్.

కుందు—దుఃఖము—రంజ్.

కుందెలు— / కుందేలు— } కుందెల—ఖర్గోష్.

కుంభి— { ఏనుఁగు—హాతీ. / మొసలి—మగర్.

కుంభిని—భూమి—జమీఁ.

కుక్కురము—కుక్క—కుత్తా.

కుక్షి—కడుపు—పేట్.

కుగ్రామము—చిన్నపల్లె—ఖేడా.

కుటపము—ఇంటితోఁట—ఖానాబాగ్.

కుటము— { చెట్టు—ఝాడ్. / గుడిసె—ఝోఁప్డీ.

కుటి— / కుటిక— } గుడిసె—ఝోఁప్డీ.

కుటిలిక— { వెంట్రుకలూడఁదీసెడి సాధనము—చిమ్టా. / మంగలి—హజాం.

కుటీరము—గుడిసె—ఝోఁప్డీ.

కుట్టని—కుంటెనకత్తె—కుట్నీ.

కుట్టారము—కొండ—పహాడ్.

కుట్రపువాఁడు—కుట్టుపనివాఁడు—దర్జీ.

కుడిపి-కురూపి-బద్ సూరత్.

కుణపము { పీనుఁగు-లాష్.
దుర్గంధము-బద్ బో.

కుతపము-కంబళి-కమ్మల్.

కుతలము-భూమి-జమీన్.

కుధరము
కుదిర } గుఱ్ఱము-ఘోడా.

కుదిరిక-నిలుకడ-సబర్.

కుహన-వంచన-దగా.

కుదువ-తాకట్టు-రెహాన్.

కుధరము-పర్వతము-పహాడ్.

కున్నఁడు-బాలుఁడు-బచ్చా.

కుప్పము-ఊరు-దేహ్.

కుప్పసము-రవిక-చోళి.

కుప్యము { రాగి-తాంబా.
ఇత్తడి-పీతల్.
ఇనుము-లోహా.
సీసము-సీస్
తగరము-కథీల్.

కుమారము { చిలుక-తోతా.
బంగారు-సూనా.

కుమారి
కుమారిక } కూఁతురు-బేటీ.

కుమారుఁడు-కొడుకు-బేటా.

కుముఖము-పంది-సువ్వర్.

కుముద—ఏఁకు—సాగ్వాన్.

కుముదబాంధవుఁడు—చంద్రుఁడు—చాంద్.

కురంగనాభము—కస్తూరి—మిష్క్.

కురంగము { కోఁతి—బందర్. / జింక—హరన్.

కురుంబము—సమూహము—కాఫిలా.

కురువిందము { అద్దము—ఆయినా. / కెంపు—లఅల్.

కురువు—బువ్వ—ఖానా.

కుర్కురము—కుక్క—కుత్తా.

కుర్వాణుఁడు—పనివాఁడు—కారీగర్.

కుఱఁగలి—సమీపము—కరీబ్.

కుఱు—చిన్న—ఛోటా.

కుఱుపు—వ్రణము—ఫోడా.

కుఱ్ఱఁడు—కొడుకు—బేటా.

కుఱ్ఱ—బాలుఁడు—లడ్కా.

కుఱ్ఱ—ఆవు—గాయి.

కులకాంత—పెండ్లాము—జోరూ.

కులిక—సంబంధము—తాల్లుక్.

కుల్య—కాలువ—నాలా.

కుల్యము { ఎముక—హడ్డి. / మాంసము—గోష్టు.

కువలము { ముత్యము—మోతి. / రేఁగుఁబండు—బేర్.

కువాడము / కువాళము } కపటము—కీనా.

కువిందుఁడు–సాలెవాఁడు–జులాహా.

కుశ–త్రాడు–రశ్శీ.

కుశలము { తృప్తి–కినాఅత్.
క్షేమము–ఖైరియత్.
పుణ్యము–సవాబ్.

కుసిగుంపులు–క్లేశము–తక్లీఫ్.

కుసీదికుఁడు–వడ్డిఁదినువాఁడు–సూద్ ఖోర్.

కుసులి–పొట్టివాఁడు–గిడ్డా.

కుసుంభము–బంగారు–సూనా.

కుసుమము–పువ్వు–ఫూల్.

కుహాకము–మోసము–దగా.

కుహానము–ఎలుక–చూహా.

కుహరము–గుహ–గార్.

కుళాయి
కుళాయ } టోపి–కులః.
కుళ్లా

కుళీరణము–ఎండ్రకాయ–ఖేక్డా.

కుష్ఠము–[illegible]–కుఢ్.

కూఁకటి–జుట్టు–జూట్.

కూపేము–స్తంభము–ఖం.

కూజితము–ధ్వని–ఆవాజ్.

కూఁతు
కూఁతురు } కొమార్తె–బేటీ.

కూటువు–గుంపు–కాఫిలా.

కూడు–అన్నము–ఖానా.

కూడుదల-లాభము-నఫా.

కూన-పిల్ల-బచ్చా.

కూరము-బువ్వ-ఖానా.

కూరిమి- }
కూర్మి- } స్నేహము-దోస్తీ.

కూరుకుపాటు-నిద్ర-నీంద్.

కూర్పాసకము-అవిక-చోలీ.

కూర్మము-తాఁబేలు-కఛ్వా.

కూలంకష-ఏఱు-నద్దీ.

కూలము-గుంత-గఢా.

కూసము-అవిక-చోలీ.

కూళుఁడు-మూర్ఖుఁడు-బేవకూఫ్.

కృకలాసము-తొండ-గిర్గుట్.

కృకవాకువు- { నెమలి-మోర్.
{ కోడి-మురగ్.

కృతఘ్నుఁడు-మేలుమఱచినవాఁడు-ఎహసాన్‌ఫరామోష్.

కృతజ్ఞము-కుక్క-కుత్తా.

కృతజ్ఞుఁడు-మేలుఁదలఁచెడివాఁడు-ఎహసాన భూల్నేవాలా.

కృతముఖుఁడు-నేర్పుఁగలవాఁడు-చాలాక్.

కృత్తి-తోలు-చమ్డా.

కృత్యము-పని-కాం.

కృత్స్నము- { కడుపు-పేట్.
{ నీళ్లు-పానీ.
{ అంతయు-సబ్.

కృప-దయ-మెహర్బానీ.

కృపణము—పురుగు—కీడా.

కృపణుఁడు—లోభి—బఖీల్.

కృపాణము—కత్తి—తల్వార్.

కృపాణి { కత్తెర—కైంచీ.
కత్తి—తల్వార్.

కృపాళువు—దయగలవాఁడు—మెహర్బాన్.

కృపీటము { ఉదరము—పేట్.
నీళ్లు—పానీ.

కృపీటయోని—అగ్ని—అంగార్.

కృమి—పురుగు—కీడా.

కృశానువు-అగ్ని-అంగార్.

కృషి { సేద్యము—జిరాఅత్.
ప్రయత్నము—తద్బీర్.

కృష్టి—చదువరి—ఆలిం.

కృష్ణము { నల్లనిది—కాలా.
ఇనుము—లోహా.
మిరియము—మిర్చి.
కాకి—కవ్వా.

కృష్ణవర్త్మ—అగ్ని=అంగార్.

కృసరము—పులగము—ఖిచడీ.

కెంపు { ఎఱుపు—లాల్.
పద్మరాగము—యాకూత్.

కెలఁకు
కెలను } దిక్కు—తరఫ్.

కెలసము—పని కాం.

కెళవు { దూరము-దూర్.
ఎడము-ఫుర్సత్.

కేకిసలు-చప్పట్లు-థాలియా.

కేకరుడు-మెల్లకంటివాడు-తిర్ఛా.

కేకావళము-నెమలి-మోర్.

కేతనము < గుఱుతు-నిషాణ్.
టెక్కెము-ఝండా.
ఇల్లు-ఘర్.

కేతువు < గుఱుతు-నిషాణ్.
టెక్కెము-ఝండా.
అగ్గి-అంగార్.

కేలు { చేయి-హాత్.
తొండము-సోండ్.

కేల్పట్టు-పెండ్లి-షాదీ.

కేవలము-అంత-సబ్.

కేశమార్జనము-దువ్వెన-కంగీ.

కేశము-వెండ్రుక-బాల్.

కేళి-ఆట-ఖేల్.

కేళి-పరిహాసము-థట్టా.

కై { చేయి-హాత్.
తొండము-సోండ్.

కైతవము-జూదము-జువ్వా.

కైదు
కయిదు } కౌజుపిట్ట-తీతర్.

కైదువు-ఆయుధము-హత్యార్.

కైపు / కయిపు } లాహిరి-నిషా.

కైరవబంధుఁవు / కైరవమిత్రుఁడు } చంద్రుఁడు-చాంద్.

కైరవుఁడు { జూదరి-జువ్వాబాజ్. / పగవాఁడు-దుష్మన్.

కైవడి-ప్రకారము-తరః.

కైవారము / కయివారము } స్తోత్రము-తారీఫ్.

కొంచెకత్తె-అల్పురాలు-రజీల్, ఔరత్.

కొంచెకాఁడు / కొంచెపువాఁడు } అల్పుఁడు-రజీల్.

కొండియుఁడు / కొండీఁడు } చాడీలుచెప్పువాఁడు-చుగుల్‌ఖోర్.

కొండెకత్తె-కొండెము సెప్పెడి స్త్రీ-చుగుల్‌ఖోర్, ఔరత్.

కొండెకాఁడు-కొండీఁడు-చుగుల్‌ఖోర్.

కొండెము-చాడీ-చుగ్లీ.

కొండొక-కొంచెము-థోడా.

కొక్కరాయి-బకము-బగ్లా.

కొక్కు-పందికొక్కు-ఘూఁస్.

కొక్కెర-కొంగ-బగ్లా.

కొగ్గి-సమము కాని-లాసాని.

కొటిక-పల్లె-ఖేడా.

కొటికాఁడు / కొట్టికాఁడు } వేగరి-జాసోస్.

కొడుకండు }
కొడుకు } కొమారుఁడు—బేటా.
కొడ్కు }

కొదమ—పశుపక్ష్యాదులపిల్ల—హైవాన్కా—బచ్చా.

కొదవ }
కొదుక } కొఱఁత—కమీ.

కొద్దివాఁడు—అల్పుఁడు—కమీనా.

కొన—చివర—ఆఖర్.

కొనుగోలు }
కొనుబడి } క్రయము—ఖరీద్.

కొప్పె—తాంబూలపాత్ర—పాన్దాన్.

కొమరాలు—సౌందర్యవతి—హసీనా.

కొమరిత—కూఁతురు—బేటీ.

కొమరు—సౌందర్యము—హుస్న్.

కొమరుఁడు—కొడుకు—బేటా.

కొమ్మ—స్త్రీ—ఔరత్.

కొమ్మత్రిమ్మరి }
కొమ్మమెకము } కోఁతి—బందర్.

కొమ్ముకాఁడు { పంది—సువ్వర్.
{ అగసాలెవాఁడు—సునార్.

కొమ్ముటేనుఁగు—మగయేనుఁగు—హాతీ.

కొయ్య—కఱ్ఱ—లక్డీ.

కొఱఁత—తక్కువ—కమీ.

కొఱ్ఱు—శూలము—మేఖ్.

కొల { పాపము—అజాబ్.
{ హింస—ఈజా.

కొలఁది { పరిమితి—హద్.
శక్యము—ఇమ్కాన్.

కొలను—సరస్సు—చష్మా.

కొలము—కులము—జాత్.

కొలువుకాఁడు }
కొలువుఁడుకాఁడు } సేవకుడు—ఖిద్మత్ గార్.

కొల్త—కొలఁత—నాప్.

కొల్లల—జగడము—ఝగ్డా.

కొల్ది—కొలఁది—దర్జా.

కోకము { కప్ప—మేండక్.
తోఁడేలు—గీదడ్.

కోఁక—వస్త్రము—కప్డా.

కోఁతి—వానరము—బందర్.

కోట—పట్టణముచుట్టుగలగోడ—ఖిలా.

కోటఁడు }
కోటము } గుడ్లగూబ—ఉల్లూ.

కోటానఁగోటులు—అసంఖ్యము—బేహిసాబ్.

కోటి { చివర—అఖర్.
అతిశయము—జియాదా.
నూరులక్షలు—కరోడ్.

కోదండము—విల్లు—తీర్.

కోన { కొన—అఖర్.
మూల—కోనా.
అడవి—జంగల్.

కోమలము { మృదువు—నరం.
నీళ్లు—పానీ.

కోమలి—సుందరి—హసీనా.

కోమలికము—చక్కందనము—హుస్న్.

కోయిల—గుడి—దేవల్.

కోరకము—మొగ్గ—కలి.

కోరిక }
కోరికి } ఇచ్ఛ—ఖాహిష్.

కోఱడము—బాధ—తక్లీఫ్.

కోల—బాణము—తీర్.

కోలకము—మిరియము—మిర్చ్.

కోలషుణము—నల్లి—ఖట్మల్.

కోలము—పంది—సువ్వర్.

కోలేంకము—గాడిద—గధా.

కోవిదుఁడు—విద్వాంసుఁడు—ఆలిం.

కోవెల—గుడి—దేవల్.

కోశము {
గుడ్డు—అండా.
కత్తిమొఱ—మ్యాన్.
పుస్తకము—కితాబ్.
మొగ్గ—కలీ.

కౌక్షేయకము—కత్తి—తల్వార్.

కౌటాలకుఁడు—వేఁటకాఁడు—షికారీ.

కౌడు }
కవుడు } కపటము—కీనా.

కౌతుకము {
కోరిక—ఖాహిష్.
పండుగ—ఈద్.

కౌను }
కవును } నడుము—కమర్.

కౌపీనము-గోఁచి-లంగోటీ.

కౌలటేయుఁడు } అంకుటాలికొడుకు-హరామ్‌జాదా.
కౌలటేరుఁడు

కౌలీనము-జగడము-ఝగ్డా.

కౌలేయకము-కుక్క-కుత్తా.

కౌశేయము-పట్టుది-రేష్మ్.

కౌసీద్యము-ఆలశ్యము-దేర్.

కౌసు { మాంసము-గోష్త్.
చెడ్డవాసన-బద్‌బో.

క్రందనము } ఏడ్పు-రోనా.
క్రందితము

క్రకచము-అంపము-ఆరా.

క్రకరము { కక్కెర-బగ్లా.
బీదవాఁడు-గరీబ్.

క్రమేలకము-ఒంటె-ఊఁట్.

క్రయికుఁడు-కొనువాఁడు-ముష్తరీ.

క్రవ్యము-మాంసము-గోష్త్.

క్రించే } అల్పుఁడు-కమీనా.
